అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
శుక్రవారం 09 జూన్ 2023

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న శ్రీ శివ సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్‌లో గురువారం పీఏ పల్లి మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన జెట్ట మోని శ్రీకృష్ణ తండ్రి లచ్చయ్య వర్ధంతి, అన్న జట్టమోన అంజయ్య జ్ఞాపకార్థంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంటి డాక్టర్ చంద్రశేఖర్ వంద మంది పేషెంట్లకుపైగా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి వారికి అవసరం అగు కళ్లజోడు, మందులను రాసి ఇచ్చారు. అనంతరం పేషెట్లకు ఉచితంగా బిపి, షుగర్ వంటి పరీక్షలను చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముత్తయ్య ఆంజనేయులు, నిర్వాహకులు జట్ట మోని శ్రీకృష్ణ, కాజా, రాంబాబు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	42.0	25.2
సూర్యాపేట	43.5	33.6
యాదాద్రిభువనగిరి	42.4	28.1

విజ్ఞాన, విద్యా సేవా కేంద్రాలుగా టీఎస్ యూటీఎఫ్ భవనాలు

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి , ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

టీఎస్ యూటీఎఫ్ భవనాలు ఉపాధ్యాయులకే కాక సామాజిక విజ్ఞాన,విద్యా సేవా కేంద్రాలుగా వెలసిల్లుతున్నాయని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. గురువారం భువనగిరిలోని జిల్లా కేంద్రంలోని బంజారాహిల్స్ టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయ నిర్మాణ పనులను వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవి ఆవిష్కరించారు. స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి బునాదిలో ఇటుక ,సిమెంట్ వేసి నిర్మాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు ఎం రాజశేఖర్ రెడ్డి , నాగమణి , యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు మిర్యాల దామోదర్ , ప్రధాన కార్యదర్శి ముక్కెర్ల యాదయ్య , కోశాధికారి ఇటికాల మల్లేశం , ఉపాధ్యక్షులు వెంకటాచారి, జిల్లా కార్యదర్శులు మెతుకు సైదులు, బొమ్మగాని ముత్యాలు, వెంకట్ రెడ్డి, కే శ్రీనివాస్ ,కంచి రవికుమార్, మమత, జి బాలయ్య కరుణాకర్, కేజశ్రీనివాస్, కేజీబీవీ రాష్ట్ర కన్వీనర్ లక్ష్మి, టీఎస్ ఎంఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిల్వేరు మహేష్, సీనియర్ నాయకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి, ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి.జహంగీర్ , గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటూరు బాలరాజు, పూర్వ జిల్లా కార్యదర్శులు కుకుడాల గోవర్ధన్, వనం శాంతి కుమార్,పెండెం నాగార్జున, మోహన్ రెడ్డి, టప్రా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అరుణమ్మ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అనిల్ కుమార్, అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కేజీబీవీ జిల్లా కన్వీనర్ కవిత, కో కన్వీనర్ దుర్గ, కేజీబీవీ ,మోడల్ స్కూల్ నాయకులు పాల్గొన్నారు.

సబ్బండ... సంక్షేమం

- ఆదర్శంగా నిలుస్తున్న పథకాలు
- ప్రజా జీవితాలలో గుణాత్మకమైన మార్పులు
- నేడు సంక్షేమ దినోత్సవం



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ ఆచరిస్తూ ఉంటే.. దేశం అనుసరిస్తుంది. 10 ఏండ్లకు చేరిన తెలంగాణ ప్రస్థానం దేశానికి ఒక ప్రగతి నమూనాగా మారింది. బంగారు తెలంగాణ నిర్మాణ దిశగా ప్రారంభమైన పయనం దేశానికే కాదు మానవ సమాజానికి ఎన్నో పాఠాలను నేర్పింది. సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా సాధించిన విజయాలే తెలంగాణ ప్రగతికి కొలమానంగా నిలుస్తోంది. నేడు తెలంగాణలో సబ్బండ వర్గాల జీవితాలలో వెల్లివిరుస్తున్న సంతోషమే ఇందుకు నిదర్శనం. సామాజిక, ఆర్థిక, సంస్కృతిక, సంక్షేమం, విద్యా వైద్యం, వ్యవసాయం ఇలా అన్ని రంగాలలో అభివృద్ధి జరిగింది. నేడు తెలంగాణ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది.

గురుకులాలు...

విజ్ఞాన ప్రపంచ తలుపులు తెరవడానికి కావలసిన సాధన విద్య. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగాన్ని బలోపేతం చేయడానికి గురుకులాలకు పెద్దపీట వేసింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అనంతరం నల్లగొండ జిల్లాలో కొత్తగా 8 ఎస్సీ గురుకులాలు, 15 బీసీ గురుకులాలు, 13 గిరిజన గురుకులాలు, 12 మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారు.

వైద్యరంగం...

గతంలో బస్తీ ప్రజలకు సుస్తీ చేస్తే ప్రయివేటు దవాఖానలే దిక్కయ్యేవి. నేడు పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సదుపాయాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పల్లె, బస్తీ దవఖానలను ఏర్పాటు చేసింది. జిల్లాలో 5వేల జనాభా గల 195 పిహెచ్‌లను పల్లె దవఖానాలుగా అభివృద్ధి చేశారు. డయాలసిస్ కేంద్రం ఏర్పాటు. కంటి వెలుగుతో పేదల జీవితాల్లో వెలుగులు నింపింది. మహిళా సమగ్ర ఆరోగ్య పరిరక్షనే ధ్యేయంగా మహిళా దినోత్సవం సందర్భంగా కొత్తగా ఆరోగ్య మహిళాను ప్రారంభించారు. దీని ద్వారా ప్రతి మంగళవారం మహిళలకు ప్రత్యేకమైన వైద్య సేవలను అందించనున్నారు.

అభాగ్యులకు ఆసరా...

సామాజిక భద్రతగా అందించే ఆసరా పింఛన్లు పేదలకు వరంగా మారుతున్నాయి. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ప్రతినెల ఈ చిన్న సహాయం ఆర్థికంగా కొండంత అండనిస్తోంది. నల్లగొండ జిల్లాలో 2,12,663 మంది ప్రతినెల లబ్ది పొందుతున్నారు. వారికి 2.809 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నారు.

దళిత బంధు..

అణగారిన దళిత జాతి సమగ్ర అభ్యుదయం కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ప్రవేశపెట్టిన పథకమే దళిత బంధు. దళిత జాతి స్వశక్తితో, స్వాలంబనతో జీవించాలనే బలమైన సంకల్పంతో ఈ పథకం ప్రారంభించారు. జిల్లాలో 517 కుటుంబాలకు పది లక్షల చొప్పున 51.70 కోట్ల రూపాయల గ్రౌండ్ పూర్తయింది. దళిత బంధు రెండో విడతలో నియోజకవర్గానికి 1100 మంది దళిత నిరుపేద దళితులకు దళిత బంధు ఇవ్వడానికి సన్నహాలు చేస్తున్నారు.

కల్యాణ లక్ష్మి... షాద్ ముబారక్...

నిరుపేద కుటుంబాలు పడుతున్న బాధలను తీర్చేందుకు ఆడపిల్లల పెళ్లి ఖర్చు కోసం 100116 రూపాయల ఆర్థిక సహాయం అమ్మాయి కుటుంబాలకు అందిస్తున్నారు. జిల్లాలో 44 538 కుటుంబాలకు 418.9 కోట్ల రూపాయలను చెల్లించారు.

ప్రజా పంపిణీ...

పేదల ఆకలి తీర్చేందుకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక గత ప్రభుత్వాలు విధించిన పరిమితులను ఎత్తివేసింది. కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరికీ 6 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో 991 రేషన్ షాపులు ఉండగా 4,66,529 కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయి.

ఉచిత విద్యుత్...

రాష్ట్ర ఏర్పాటు జరిగాక 2018 జనవరి నుండి వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న ప్రభుత్వం నాయి బ్రాహ్మణులు, రజకులకు ప్రతినెల 225 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుంది. జిల్లాలో ఇప్పటికి 3228 మంది నాయి బ్రాహ్మణులు, 10738 మంది రజకుల కోసం 3 కోట్ల 24 లక్షల 94 వేల రూపాయలు మంజూరు అయ్యాయి.

వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- గర్భిణులకు లకు న్యూట్రిషన్ కిట్స్ అందజేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఎంఏ.రిజ్వీ

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎస్ఎంఏ.రిజ్వీ జిల్లా వైద్యాధికారులను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14 న నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ యస్. వెంకట్రావ్, అదనపు కలెక్టర్ పాటిల్‌హేమంత కేశవ్‌లతో కలిసి నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు.ప్రజలు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో వైద్యఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణీ చేయాలని ముఖ్యంగా 7 నుండి 9 నెలల గర్భిణులకు న్యూట్రిషన్ కిట్‌లను అందచేయాలన్నారు.అలాగే కార్యక్రమానికి ముందు ర్యాలీలు నిర్వహించి సభా వేడుకలకు చేరుకోవాలన్నారు.ఆశాలకు చీరెలు పంపిణీ చేయాలని, ఉత్తమ వైద్య సేవలందించిన వైద్యులకు ప్రశంసాపత్రాలు అందజేయాలన్నారు.ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో వైద్యాధికారులు నిబద్ధతతో కలసి పనిచేయాలని ఎక్కడకూడా ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ నెల 14 న జిల్లాలో నిర్వహించే ఆరోగ్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని చేస్తామన్నారు.ఉదయం 11 గంటలకు మొదట ర్యాలీలు చేపట్టి సభా వేదికకు రావడం అలాగే జ్యోతి ప్రజ్వలన, వైద్య ప్రగతి పై కరపత్రాలు పంపిణీ, ముందుగా వేదికపై కొంత మంది గర్భిణులకు న్యూటిషన్ కిట్స్ పంపిణీ ప్రారంభోత్సవం అలాగే ఆశావర్కర్లకు చీరెలు పంపిణీ, వైద్య వృత్తిలో వివిధ స్థాయిలలో ఉత్తమ సేవలు అందించిన వైద్యులకు ప్రశంసాపత్రాలు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం, ప్రిన్సిపల్ మెడికల్ కళాశాల శ్రీదేవి, ఏరియాస్పత్రి పర్యవేక్షకులు డా. మురళీధర్‌రెడ్డి, డీఐఓ డా.వెంకటరమణ, వైద్యాధికారులు, పీఓలు, తదితరులు పాల్గొన్నారు.

ఐదు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది

- జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి జిల్లాకు దిష్టిబొమ్మలా ఉన్నారు
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

నవతెలంగాణ-దేవరకొండ



ఐదు నెలల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది, సీఎం కేసీఆర్, మంత్రులు హరీష్, కేటీఆర్ వారి తాత, ముత్తాతలు వచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రాకుండా అడ్డుకునే సత్తా, దమ్ము ధైర్యం వీరెవరికి లేదని సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర 84 వ రోజు గురువారం దేవరకొండ నియోజక వర్గంలోని చందంపేట మండలం నక్కల గండి రిజర్వాయర్‌కు చేరుకుంది. అనంతరం రిజర్వాయర్ పనులను పరిశీలించారు. పాదయాత్ర శిబిరం వద్ద భూనిర్వాసితులతో సమావేశమై వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు ఎదురు చూస్తున్నారని, కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రజలు సిద్ధమయ్యారన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటిపారుదల వారోత్సవాలు చేసే అర్హత బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేదన్నారు. కొత్తగా రాష్ట్రంలో ఒక్క చిన్న చెరువు అయినా తొవ్వారా? కృష్ణ, గోదావరిపై పెద్ద ఆనకట్టలు ఏమైనా కట్టారా? పెండింగ్లో ఉన్న సాగునీటి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏమైనా పూర్తి చేశారా? ఏ ముఖం పెట్టుకొని సిగ్గు లేకుండా వారోత్సవాలు చేస్తారని ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు నుంచి నీళ్ళు తెచ్చుకుందామన్న సోయి లేని జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి జిల్లాకు దిష్టిబొమ్మలాగా ఉన్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చి పది ఏండ్లు అవుతున్న ఎస్ఎల్బీసీ టన్నెల్ ఎందుకు ఆలస్యం అవుతుందని ఒక్క రోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. అంతకుముందు పాదయాత్ర రథసారథికి ఘన స్వాగతం పలికారు. ఈ పాదయాత్రలో మల్లు రవి, డీసీసీ అధ్యక్షులు శంకర్‌నాయక్, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, డాక్టర్ చెరుకు సుధాకర్ ,పిసిసి సభ్యులు దూదిపాల వేణుధర్‌రెడ్డి, రామావత్ జగన్ లాలు, డాక్టర్ రవినాయక్, జాల నరసింహారెడ్డి, సిరాజ్ ఖాన్, నేనావత్ కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

అమరులైన జవాన్ల త్యాగాలను పాఠ్యాంశాల్లో చేర్చాలి

- నల్లగొండ ఎంపీ సభ్యులు కెప్టెన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్





అమరులైన జవాన్ల త్యాగాలను పాఠ్యాంశాల్లో చేర్చాలని నల్లగొండ ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు.గురువారం పట్టణంలోని ప్రధానరహదారిపై వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కల్నల్ సంతోషబాబు విగ్రహాన్ని వాసవిక్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ ఇరుకుల్లా రామకృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ చైనా సరిహద్దులో కల్నల్ సంతోషబాబుతో పాటు అమరులైన 20 మంది జవాన్ల త్యాగాలు భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు.భారత రక్షణ శాఖకు పార్లమెంట్ సలహా సంఘంలో సభ్యునిగా ఉన్న తను సంతోష్‌బాబుతో సహా అమరులైన జవాన్ల జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలన్నారు.సంతోష్‌బాబు పేరుతో మిలటరీ మ్యూజియం ఏర్పాటు చేయాలని పార్లమెంట్‌లో ప్రస్తావించానన్నారు.దేశ సరిహద్దును కాపాడడానికి దేశ సమైక్యత, సమగ్రతకు తమ ప్రాణాలను త్యాగం చేస్తున్నారని వారి సేవలను కొనియాడారు. బార్డర్‌లో జవాన్ల జీవితాల త్యాగ ఫలితంగానే నేడు మనం సుఖంగా జీవిస్తున్నామన్నారు.అంతకుముందు కోదాడ ఎమ్మెల్యే బొల్లంమల్లయ్య యాదవ్ హాజరై భావితరాలకు కల్నల్ సంతోషబాబు జీవిత చరిత్రను తెలుసుకునే విధంగా విగ్రహం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు,బీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి,డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు. పాండు రంగారావు, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి పిల్లుట్ల శ్రీను హాజరై కల్నల్ సంతోషబాబు విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం సంతోష్‌బాబు తల్లిదండ్రులు ఉపేందర్,మంజులలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ రీజియన్ చైర్మెన్, ప్రోగ్రామ్ చైర్మెన్ జగిని ప్రసాద్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వెంపటి పద్మా మధుసూదన్, బెలిదే భరత్‌కుమార్, వంగవీటి వెంకటగురుమూర్తి,ఇరుకుల్లా రామకృష్ణ,సంతోష్ చక్రవర్తి, యాద నాగేశ్వరరావు,వంగవీటి రామారావు, గరినే శ్రీధర్,నాగేంద్రబాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఊరురా ఘనంగా చెరువుల పండుగ

- తెలంగాణ సంస్కృతికి నిదర్శనం
- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి





తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల వ్యాప్తంగా 29 గ్రామపంచాయతీలో ఉన్న చెరువుల దగ్గర ఊరుల చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా కట్ట మైసమ్మలను అలంకరించి బోనాలు బతుకమ్మలు డబ్బులు కోలాలతో కులాహలంగా ప్రదర్శనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.

తెలంగాణ సంస్కృతికి నిదర్శనం..

ఊరురా చెరువు పండుగ తెలంగాణ సంస్కృతికి నిదర్శనమని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని తొండాయి అక్కనపల్లి మాండ్ర గ్రామాల్లో జరిగిన ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తెలంగాణ వివక్షతకు గురి అయి కెసిఆర్ నేతృత్వంలో అన్ని రంగాల్లో అన్ని కులవృత్తులకు సమ ప్రాధాన్యత ఇస్తూ బంగారు తెలంగాణ రూపొందిస్తూ దేశానికే గర్వకారణంగా తెలంగాణ తీర్చిదిద్దారని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో తహసిల్దార్ పులి సైదులు గౌడ్, ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్,, పిఎసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, సర్పంచులు మాదాసు చంద్రశేఖర్, దూదిమెట్ల స్రవంతి, మల్గా బాలకృష్ణ, దొండ సౌమ్య రమేష్, ఎడమ శేఖర్ రెడ్డి, ఎంపీటీసీలు సావిత్రి,కుమారస్వామి ,మేకల రాజిరెడ్డి ప్రత్యేక అధికారులు ఎడవల్లి గిరిప్రసాద్, పాలమోహన్, లియాఖత్ అలి చర్లపల్లి శిరీష బెండలపహాడ్, ఉప సర్పంచ్ వంగాల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రుల పర్యటన

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్/నకిరేకల్

రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం నల్లగొండ జిల్లాలో పర్యటిస్తారు. ఉదయం 10 గంటలకు నల్లగొండ జిల్లా కేంద్రంలోని నాగార్జున కాలేజీలో నిర్వహిస్తున్న ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో వివిధ రకాల చేపలతో చేసిన వంటకాలతో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు. అక్కడి నుండి 11 గంటలకు నకిరేకల్ మండలం పరిధిలో గల పాలెం లోని శ్రీ కూర్మగిరి సుందర లక్ష్మి నరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం 11.30 గంటలకు నకిరేకల్ పట్టణంలోని సాయిబాబా ఆలయం పక్కన గల స్టేడియం గ్రౌండ్‌కు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 100 మంది లబ్దిదారులకు మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యతో కలిసి గొర్రెల యూనిట్లను అందజేస్తారు.

సంపాదనను వృథా చేసుకోవద్దు

- బడిబాట కార్యక్రమంలో డీవో బిక్షపతి

నవతెలంగాణ-నల్లగొండ



తల్లిదండ్రులు తమ తమ విలువైన సంపాదనను వృథా చేసుకోకుండా ఉచిత విద్యనందించే ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించాలని జిల్లా విద్యాధికారి బొల్లారం బిక్షపతి కోరారు. గురువారం మాధవనగర్ జేబీఎస్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కాలనీ, రాజీవ్ గృహకల్పలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సౌకర్యాలతో కూడిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు భోదిస్తారని ఒక ఊరు. మనబడి పథకంల ద్వారా పాఠశాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశారని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మానాయక్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రకాశ్, నాగిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మౌలిక వసతుల కల్పనకు కృషి

నవతెలంగాణ-కేతపల్లి

గ్రామాలలో మౌలికవస్తుల కల్పనకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చెప్పారు. కేతేపల్లి మండలంలోని చీకటిగూడెం గ్రామంలో గురువారం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే లింగయ్య మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దాకా ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ద ఉత్సవాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి కోట వెంకటేశ్వరరావు జెడ్పీటిసి బొప్పని స్వర్ణలత, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యురాలు దాచేపల్లి నర్మదా మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోట మల్లికార్జున్‌రావు, మండల అధ్యక్షులు మారం వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

బీభత్సం సృష్టించిన ఈదురుగాలుల వర్షం

నవతెలంగాణ-నాంపల్లి

నాంపల్లి మండల కేంద్రంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో వచ్చిన వాన బీభత్సం సృష్టించింది. నాంపల్లి మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి కృష్ణయ్య అనే రైతు పొలం వద్ద గాలివానకు పశువుల కొట్టం కూలిపోయి ఒక ఆవు చనిపోగా రైతుకు భారీగా గాయాలయ్యాయి. రేకుల ఇండ్ల రేకులు ఎగిరిపోయాయి. రహదారుల వెంట ఉన్న పెద్ద పెద్ద చెట్లు ఎక్కడి ఎక్కడ కూలిపోయి రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో విద్యుత్ అంతరాయ ఏర్పడింది.



నేడు ప్రారంభం కానున్న రెండు పథకాలు...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ ప్రభుత్వ నేడు రెండు పథకాలను ప్రారంభించనుంది. అందులో మొదటిది రెండో విడత గొర్రెల పంపిణీ పథకం.. రెండవది కుల వృత్తులకు లక్ష రూపాయల రుణాల పంపిణీ పథకం. గొల్ల కురుమలకు చేయూతనిచ్చి వారిని బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వ గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. నల్లగొండ జిల్లాలో మొదటి విడతలో 28,236 యూనిట్లు మంజూరు అయ్యాయి. ఒక్కొక్క యూనిట్‌కు 20 గొర్రెలు, ఒక పొట్టేలును ఇచ్చారు. ప్రభుత్వం 265 కోట్ల రూపాయల సబ్సిడీని అందించింది. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలో రాష్ట్ర పశు సంవర్ధన శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రెండవ విడత గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించనున్నారు. ఈ పథకం కింద నల్లగొండ జిల్లాలో 37,078 యూనిట్లు మంజూరు కాగా 466 కోట్ల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం కేటాయించింది. అదేవిధంగా బీసీ కులవృత్తులు.. చేతివృత్తులకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించి బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. నేడు కులవృత్తులకు రుణాల పంపిణీ పథకాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ మంచిర్యాలలో ప్రారంభిస్తుండగా జిల్లా కేంద్రాలలో ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభం కానుంది. నల్లగొండ జిల్లాలో దాదాపు పది మందికి పైగా కులవృత్తులు, చేతివృత్తిదారులకు రుణాలను అందించేందుకు అధికారులు అన్ని సిద్ధం చేశారు.

రుణాలు వర్తించే కులాలు...

బీసీ కులవృత్తులు, చేతివృత్తుల 15 కులాలు మాత్రమే ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది.నాయి బ్రాహ్మణ, రజక, సాగర ఉప్పర, కుమ్మరి / శాలివాహన, ఔసలీ, కౌసలీ, కమ్మరి, కంచర, వడ్రంగి, కృష్ణ బలిజ పూసల, మేదర, వడ్డెర, ఆరెకటిక, మేర, ఎంబీసీ, కులాలు ఉన్నాయి. అయితే ప్రభుత్వం కొత్తగా తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని పరిగణలోకి తీసుకోవాలని మొదట చెప్పినప్పటికీ వెంటనే సాధ్యం కాదని గమనించి గత సంవత్సరం తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రాన్ని కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. అయితే పథకం ద్వారా రుణం పొందాలనుకునేవారు ఈనెల 20 లోగా దరఖాస్తు చేసుకోవలసి ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 5,09,502 బీసీ కుటుంబాలు ఉండగా 16,82,883 జనాభా ఉంది.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
శుక్రవారం 09 జూన్ 2023



ఈర్ల యాదమ్మ మృతిపట్ల సీపీఐ(ఎం) సంతాపం



నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతి పరురాలు ఈర్ల యాదమ్మ(60) అనారోగ్య కారణంగా మరణించారు. గురువారం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా నగేష్ మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, రైస్ మిల్లుల కార్మికుల కూలీరేట్ల పోరాటాలలో యాదమ్మ కీలక పాత్ర పోషించారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు రుద్రారపు పెద్దులు, జంపాల వెంకన్న, మెండె శంకర్, రమణ, స్వామి, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థ బలోపేతం కోసం మన ఊరు మనబడి

నవతెలంగాణ-నకిరేకల్



విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో కౌన్సిలర్ రాచకొండ సునీల్ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నల్లగొండ సరిత, రాపోలు శైలజ, బీఆర్ఎస్ నాయకులు ఒంగాల కరుణాకర్‌రెడ్డి, కొండ క్రాంతి, గుడుగుంట్ల సైదులు, మెట్టు నరేష్, నోముల కేశవరాజు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నల్లగొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ భవనంలో శుక్రవారం మహాలక్ష్మి హైదరాబాద్ వారిచే ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు నూకల జగదీష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్, గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విశ్రాంత ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



నవతెలంగాణ-నకిరేకల్

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులతో ఉన్నతమైన విద్య అందిస్తున్నట్లు ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంఆర్సీ భవనంలో ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం ద్వారా అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉన్నత స్థాయిలో ఉంచడమే ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగయ్య, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



యూనియన్ బ్యాంక్ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని ఆ బ్యాంకు డీజీఎం మోహన్ దాస్ తెలిపారు. గురువారం స్థానిక వైష్ణవి హోటల్‌లో యూనియన్ బ్యాంకు ఖాతాదారుల ప్రాజెక్టు పవర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకింగ్ వ్యవస్థలో మరింత విస్తరింప చేయడానికి జిల్లా అభివృద్ధి పథకం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దేశవ్యాప్తంగా 126 జిల్లాలను గుర్తించామన్నారు. ఇందులో 6 జిల్లాలను ఖాతాదారుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రుణ పథకాలను డిపాజిట్ పథకాలను రూపొందించినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లాలో అభివృద్ధి పథకాన్ని చేపట్టిస్తున్నామని తెలిపారు. బ్యాంకులో పూర్తిగా డిజిట లైసెన్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ రీజినల్ హెడ్ ఆర్ సత్యనారాయణ, ఏజీఎం బీఎస్ శ్రీనివాస్, ఈ మురళీకృష్ణ, బ్రాంచ్ మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

గోపాల మిత్రల అభివృద్ధి కోసం కృషి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గోపాల మిత్రల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ కృషి చేస్తుందని పశు గణాభివృద్ధి సంస్థ చైర్మెన్ చల్మెడ రాజేశ్వరరావు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్‌లో గల పశుగణాభివృద్ధి శాఖ కార్యాలయంలో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతే పిచ్చిరెడ్డి, ఈవో పాశం శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు దశరథ గుప్తా, నరసయ్య, స్వామి, యాదగిరిరెడ్డి, యాదమ్మ, సూపర్వైజర్లు, గోపాలమిత్రలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

'శోభారాణి మృతికి కారుకులైన వారిని శిక్షించాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



శోభారాణి మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్, రాష్ట్ర నాయకులు వరికుప్పల ముత్యాలు డిమాండ్ చేశారు. గురువారం ప్రజాసంఘాల కార్యాలయంలో వారు మాట్లాడారు. వడ్డెరవృత్తిదారుడు దండుగుల వెంకన్న కూతురు దండుగుల శోభారాణి గత నెల 27న సాయంత్రం వైష్ణవి అపార్ట్మెంట్‌లో మృతి చెందినదని తెలిపారు. కొంతమంది ఇంటి వద్ద ఉన్న దండుగుల శోభారాణికి ఫోను చేసి వైష్ణవి అపార్ట్మెంట్‌కు పిలిచి, అక్కడ వచ్చిన శోభారాణిని లైగింకంగా వెదించిడంతో శోభారాణి ప్రతిఘటించడంతో పథకం ప్రకారం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరింస్తున్నారని ఆరోపించారు. శోభారాణి మృత్తిపై సమగ్రంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అసలు నేరస్థులను శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శోభరాణికి న్యాయం జరిగే వరకు వడ్డెర వృత్తిదారుల సంఘం అండ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో ఆసంఘం నాయకులు దండుగుల వెంకన్న, దండుగుల అలివేలు, వేముల వెంకటేష్, దండుగుల నాగలక్మీ తదితరులు పాల్గొన్నారు.

పల్లె దవాఖాన భవన నిర్మాణానికి శంకుస్థాపన

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపహడ్ గ్రామంలో గురువారం పల్లె దవాఖాన భవన నిర్మాణానికి మండల ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు శంకస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో మూడు పల్లె దావకానలు ఆగమోత్కూరు, తోపుచర్ల, పాములపహడ్ గ్రామాల్లో మంజూరీ చేసినట్టు తెలిపారు. ప్రజలు ప్రభుత్వం నుండి కోరుకునే విద్య, వైద్యానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ యాతం లక్ష్మీ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ కళింగరెడ్డి, జడ్పి కోఆప్షన్ మోషన్ అలీ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలుట్ల బాబాయ్య, ఎంపీపీ గౌరవ సలహాదారు పోకల రాజు, మండల కో ఆప్షన్ షేక్ మౌలాలి, మండల ఏఈ నరేష్, వార్డ్ మెంబర్లు, గ్రామంలో తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండుగ పేరుతో ప్రజాధనం దోపిడీ

నవతెలంగాణ-పెద్దవూర



ఊరూరా చెరువుల పండుగ పేరుతో ప్రజాధనం దోచుకుంటున్నారని బహుజన సమాజ్ వాది పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు తంగేళ్ల సత్యనారాయణ రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వమించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహనీయుల సాక్షిగా బీఆర్ఎస్ చేస్తున్న దొంగ, దోపిడీల పరిపాలనకు స్వస్తి పలకాలనీ తెలిపారు. ఈ రాష్ట్రంలో చెరువుల పూడిక ద్వారా ఆంధ్ర కాంట్రాక్టులకి బాగుపెట్టి తెలంగాణలో ప్రజలకి మందు, మాంసం పేరుతో ప్రజలని మోసం చేస్తున్నారాని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి అదిమల్ల వెంకటేష్, మండల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు, నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్, మండల జనరల్ సెక్రటరీ ఆదిమల్ల సత్యనారాయణ, వల్కి సుధాకర్, మేధరి. శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- గర్భిణీలకు పౌష్టికాహార కిట్స్ అందచేయాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి ఎస్ఏఎం.రిజ్వి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

జిల్లాలో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి సయ్యద్ అలీ ముర్తుజా రిజ్వి జిల్లా వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 14 న నిర్వహించే వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణా రెడ్డితో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఖుష్బు గుప్తాతో కలిసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో జిల్లాలోని ఆరు నియోజక వర్గాల్లో వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. వైద్య ప్రగతిపై కరపత్రాలు పంపిణీ చేయాలని,వైద్య ఆరోగ్య దినోత్సవం రోజున గర్భిణీ లకు నియోజకర్గస్థాయిలో 20 చొప్పున పౌష్టికాహార కిట్ లను అందచేయాలని అలాగే కార్యక్రమానికి ముందు ర్యాలీలు నిర్వహించి సభా వేడుకలకు చేరుకోవాలని అన్నారు. ఆశా కార్యకర్తలకు చీరెలు పంపిణీ చేయాలని ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులకు ప్రశంసా పత్రాలు అందచేయాలని చెప్పారు. ఆరోగ్య దినోత్సవ వేడుకల్లో వైద్యాధికారులు సమన్వయంతో కలసి పనిచేయాలని ఎక్కడకూడా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నిర్వహణలో భాగంగా ఈ నెల 14 న జిల్లాలో నిర్వహించే ఆరోగ్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు. పుర ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు, విద్యార్థులు ఎక్కువగా భాగస్వాములు అయ్యే విదంగా పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. అలాగే ఆరోగ్య శ్రీ ద్వారా వివిధ రకాల వైద్య చికిత్సలు పొందిన వారితో వేదికపై మాట్లాడించడం జరుగుతుందని చెప్పారు. వైద్య ప్రగతిపై డాక్యు మెంటేషన్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావు, డీసీహెచ్ఎస్ మాత్రు నాయక్, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణు గోపాల్‌రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ కుమారి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ లచ్చిరాం నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్‌లు, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

నవతెలంగాణ-నల్లగొండ



జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో వివిధ సెంటర్‌లో ఎండలో విధులు నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్‌లకు దాహం తీర్చడానికి చల్లని వాటర్ బాటిలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జనయేత్రీ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు గాదె నర్సింహ, సభ్యులు రాధకృష్ణ పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వేములపల్లి

వేములపల్లి మండలం అన్నపురెడ్డిగూడెం గ్రామంలో కులం పేరుతో దూషించి వివక్షతగా మాట్లాడిన వ్యక్తి పైన చట్టపరమైన చర్య తీసుకొని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరశురాములు డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ సమాజంలో చదువుకొని సాంప్రదాయ ప్రకారంగా మెలగాల్సినటువంటి కొంతమంది ఇంకా కులాల మధ్య కులాల వివక్షత చూపిస్తున్నారన్నారు. మనసులందరం ఒకటే అని నలుగురిలో మాట్లాడే కొంతమంది గురువారం వేములపల్లి గ్రామానికి చెందిన అమరారపు తిరుమలేష్‌ను కులం పేరుతో దూషించి ఆయన ముట్టుకున్న నీళ్లను మైలబడ్డాయని చెప్పి వివక్షత చూపిన అతనిపై తిరుమలేష్‌ను కులం పేరుతో తిట్టిన వ్యక్తి పైన వేములపల్లి పోలీస్ స్టేషన్‌లో పిటిషన్ పెట్టినట్టు తెలిపారు. సంబంధిత అధికారులు కులం పేరుతో దూషించిన పులి బార్ల శివరామ శర్మపై చట్టపరమైన చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కోడి రెక్క రాధిక, మండల కార్యదర్శి బొల్లంపల్లి రవి, మండల అధ్యక్షులు కొదమగుండ్ల వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు దైద జనార్ధన్, తక్కలపల్లి శ్యాంబాబు, ధైర్య దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండుగతో మురిసిన పల్లెలు

- దశాబ్ది సంబరానికి వేదికలైన చెరువు గట్లు
- బోనాలు, బతుకమ్మలు, వలల ప్రదర్శనలతో వెల్లివిరిసిన ఉత్సాహం



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలకు చెరువుగట్లు వేదికలయ్యాయి. మండుటెండల్లోనూ జలకళతో తొణికిసలాడుతున్న చెరువుల వద్దకు ఊరూరా ప్రజలు తరలివచ్చి ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాలు, బతుకమ్మలు, కోలాట ప్రదర్శనలు బాణాసంచా పేలుళ్ల, వలల ప్రదర్శనలతో ఎటు చూసినా వెల్లివిరిసిన ఉత్సాహంతో పండుగ వాతావరణం కనిపించింది. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా 844 గ్రామ పంచాయతీ చెరువుల్లో ఊరూరా చెరువుల పండుగ నిర్వహించారు. ఊరూరా చెరువుల పండుగలో భాగంగా ఆయా నియోజక వర్గాల్లో శాసన సభ్యులు,ప్రజా ప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనుముల మండలం చింతగూడెం గ్రామంలో జిల్లా కలెక్టర్ టీ.వినయ్‌కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. బొడ్రాయి వద్ద జిల్లా కలెక్టర్ పూజలు నిర్వహించారు. కోలాటంతో మహిళలు స్వాగతం పలికారు. చింతగూడెం గ్రామస్తులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఈ వేడుకలో భాగస్వాములయ్యారు. గ్రామ కూడలి నుండి డప్పు వాయిద్యాలు, బోనాలు, బతుకమ్మలతో ప్రదదర్శనగా గ్రామ చెఱువు వద్దకు చేరుకున్నారు. అనుముల మండలం పాలెం గ్రామం లో, కనగల్ మండలం ఇస్లాం నగర్, నిడమనూరు గ్రామంలో జిల్లా కలెక్టర్ ఊరూరా చెరువుల పండుగలో పాల్గొన్నారు. చెరువు గట్టున కట్ట మైసమ్మకు పూజలు చేసి తీర్థ ప్రసాదాలను చెరువు జలాల్లోకి వదిలారు. చెరువు గట్టునే శాసన సభ్యులు, ప్రజా ప్రతినిధులు స్థానికులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. చెరువుల్లో నీళ్లుంటే అందరి బతుకులు బాగుపడతాయని, రైతులకే కాకుండా మత్స్య కార్మికులకు, రజకులకు, వివిధ వర్గాల వారికి ఉపాధి మెరుగుపడుతుందని, ప్రజల అవసరాలకు సరిపడా నీటి వసతి లభిస్తుందని భావించి మిషన్ కాకతీయ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా చెరువుల్లో పూడికతీత, కట్టలు, తూముల మరమ్మతులు వంటి ఆధునికీకరణ పనులు జరిపించారని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు.



నకిరేకల్

నకిరేకల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నకిరేకల్ మండలంలోని వివిధ గ్రామాల చెరువుల వద్ద ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాద ధనలక్ష్మీ నగేష్ గౌడ్, వైస్ ఎంపీపీ గొర్ల సరితవి రయ్య, సర్పంచ్ లు అబ్బగోని విజయలక్ష్మీ శ్రీనివాస్, ఏకుల కవితవిజయ్ కుమార్, గుడుగుంట్ల లక్ష్మమ్మశంభయ్య, చెట్టిపల్లి జానయ్య, ప్రగడపు నవీన్ రావు, మాద నాగరాజు, వలిశెట్టి స్వప్న, ఎంపీటీసీలు ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, లోడె సాగర్, దాసరి‌ో వీరార్జున్ రెడ్డి, గాదగోని శ్రీలతకొండయ్య, ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నిండుకుండలా చెరువులు.. కుంటలు

- చేపలు ఆరోగ్యకరమైన ఆహారం అందుకే ఉచిత చేప పిల్లల పంపిణీ
- చేపల పండుగ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత పాలకుల కాలంలో చెరువులు.. కుంటలు.. వాగులల్లో కంపచెట్లతో నిండి ఉండేవని నేడు ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగాక అలుగు పోస్తున్నాయని, మండుటెండలో సైతం నిండుకుండలా దర్శనమిస్తున్నాయని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. గురువారం ఎన్జీ కళాశాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చేపల పండుగ కార్యక్రమాన్ని మత్స్యశాఖ జిల్లా అధికారి వెంకయ్యతో కలిసి నిర్వహించనున్న మూడు రోజుల కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో ప్రాజెక్టులు పూర్తి చేసుకొని మిషన్ కాకతీయ ద్వారా చెరువులు, కుంటలు, వాగులు జలకలను సంతరించుకున్నాయని అన్నారు. చేపలు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అని గుర్తించి కేసీఆర్ ప్రతి సంవత్సరం కోట్లల్లో ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అందుకే వాగుల్లో కుంటలల్లో విరివిగా చేపలు లభిస్తున్నాయన్నారు. ము దిరాజులు, గంగపుత్రులు,మత్స్యకారులను గుర్తించి వారి అభివృద్ధికి కృషి చేస్తు కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా స్టాల్స్‌లో ఏర్పాటు చేసిన వంటకాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌కుమార్, సూపరింటెండెంట్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బోయినపల్లి శ్రీనివాస్, వట్టిపల్లి శ్రీనివాస్, సింగం రామ్మోహన్రావు, సింగం లక్ష్మి, బోల వెంకట్ ముదిరాజ్, లోకరబోయిన వెంకటరమణ ముదిరాజ్, అంబటి వెంకన్న, ముదిరాజులు మత్స్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-దేవరకొండ



పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బీఆర్ఎస్ సర్కార్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గులాబీ తీర్థంపుచ్చుకుంటున్నారన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందంపేట మండల కేంద్రానికి చెందిన వివిధ పార్టీల నుంచి పలువురు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే తమ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గోసుల అనంతగిరి, రమావత్ దాస్రు, బొడ్డుపల్లి కృష్ణ, తులిసి రామ్, శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా

నవతెలంగాణ-చండూర్



రానున్న రోజుల్లో మునుగోడు గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి, మునుగోడు నియోజకవర్గం ఇన్‌చార్జి చలమల్ల కృష్ణారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం చండూరు మున్సిపల్ కేంద్రంలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డేపల్లి భాస్కర్ సాగర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఒకతాటిపైకి వచ్చి, చిన్న చిన్న విభేదాలను పక్కనపెట్టి, సైనికుల పనిచేసి కాంగ్రెస్ పుర్వైభవాన్ని తీసుకురావాలన్నారు. గ్రూప్ రాజకీయాలు లేకుండా, సీనియర్ నాయకులు, యువకులు ప్రతి ఒక్కరూ కలిసిపోవాలి అన్నారు. ప్రతి కార్యకర్త కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలన్నరు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అనంతరం కార్యకర్తలు బైక్ ర్యాలీతో పట్టణమంతా ర్యాలీ తీశారు. పలు గ్రామాల నుండి కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, కల్లెట్ల మారయ్య సాగర్, వంగూరి యాదయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్కల బిక్షం, గండు వెంకట్‌గౌడ్, సయ్యద్ జావిద్, మల్తుర్కర్ దేవా, బొమ్మకంటి శేఖర్, పాలకూరి నాగరాజు, మహమ్మద్ రహీం బాబా, చొప్పరి లింగయ్య, కర్నాటి శ్రీనివాస్, సాదక్, అక్బర్, మహమ్మద్ రఫీ, రాపోలు వెంకటేశం, సంగెపు సురేష్, చొప్పరి రాజు, ఆవుల అశోక్, సోము లింగస్వామి, బుష్పాక శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, బెల్లంకొండ శేఖర్, ఉంగరాల ధనరాజ్,మహమ్మద్ ఖలీల్, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

మృగశిర కార్తె.. చేపల కోసం క్యూకట్టిన జనాలు

ఏరువాకకు సిద్ధమవుతున్న రైతులు



నవతెలంగాణ-నల్లగొండ

మృగశిర కార్తి నాడు చేపలు తినడం ఆనవాయితీగా వస్తుంది. గురువారం నుంచి మృగశిర కార్తె ప్రారంభమైంది. కార్తె తొలిరోజు చేపలు తింటే ఆరోగ్యం బాటుందని, వ్యాధులు దూరమవుతాయని ప్రజల నమ్మకం. దీంతో జిల్లాలో పట్టణ కేంద్రాలలో మార్కెట్లు, రైతుబజార్లలో చేపల కోసం జనాలు క్యూ కట్టారు. జిల్లా కేంద్రంలోని పానగల్, రామగిరి, భాస్కర్ టాకీస్, ప్రకాశం బజార్, బీటీఎస్ ప్రాంతాలలో జలపుష్పాల కోసం ప్రజలు ఎగబడ్డారు. కాగా, కార్తెను దృష్టిలో పెట్టుకుని వ్యాపారులు పెద్దఎత్తున చేపలు తెప్పించి మార్కెట్లలో అమ్ముతున్నారు. మృగశిర కార్తె గురువారం నుంచి మొదలై 15 రోజుల పాటు ఉంటుంది. ఐతే మృగశిర కార్తె తొలి రోజున చేపలు తినేందుకు చాలా మంది ఆసక్తి చూపుతుంటారు. అందుకే పల్లెల్లో ఏ చెరువుల వద్ద చూసిన సందడి కనిపించే దృశ్యాలు దర్శనమిస్తుంటాయి. చేపలు కొనేందుకు ప్రజలు మార్కెట్లకు చేరుకోవడంతో.. మార్కెట్లన్నీ రద్దీ ఎక్కువగా కనిపించింది. రేట్లు కూడా అమాంతం పెరిగిపోయాయి. ఈ కార్తె వస్తే చాలు రైతులు ఏరువాకకు సిద్ధమవుతుంటారు. అందుకే ఈ కార్తెను ఏరువాక సాగే కాలం అంటుంటారు. ఏరువాక అంటే నాగటి చాలు. ఈ కాలంలో నైరుతి ప్రవేశంతో తొలకరి జల్లులు కురుస్తుంటాయి. దీంతో పొలాలు దున్ని పంటలు వేయటం ప్రారంభిస్తుంటారు. మృగశిర కార్తె ఆరంభమైన రోజును వివిధ ప్రాంతాల్లో పలు పేర్లతో పండగ జరుపుకుంటారు.

ఉమ్మడి జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయండి



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన లక్ష్యంగా ఈనెల 11న వలిగొండలో జరగనున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు చిప్పలపల్లి సోమశేఖర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్లో ఏర్పాటుచేసిన మాదిగ విద్యార్థుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకై 29 ఏళ్లుగా సుదీర్ఘంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న ఉద్యమంలో మాదిగ విద్యార్థులు భాగస్వామ్యంకావాలన్నారు. వర్గీకరణ సాధించే కీలకమైన ఈ సమయంలో జూలైలో హైదరాబాదులో అతిపెద్ద బహిరంగ సభ నిర్వహించబోతున్నామని ఆ సభ విజయవంతంకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా సమావేశాలు జరుగుతున్నాయని అందులో భాగంగా జరగబోయే ఉమ్మడి నలగొండ జిల్లా సమావేశాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండలో ఏర్పాటు చేస్తున్నామని ఆ సభలో ప్రతి మాదిగ విద్యార్థి పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా కో కన్వీనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంకురి నాగరాజు మాదిగ, తరి సరస్వతి, ఇరిగి నరేష్ మాదిగ, ఈలిజాల శశిధర్ మాదిగ, బుర్రి లింగస్వామి, పొట్ట రాజు ,బొజ్జ అశోక్, తరి ఏడుకొండలు, కత్తుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

బడిబాట

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని పొట్టేవాని తండా పంచాయితీలోని రామన్నగూడెం, ఏనేమీది తండ, రామన్నగూడెం తండ, పొట్టేవాని తండాలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామప్రజలు తల్లితండ్రులతో కలిసి బడిబాటా కార్యక్రమం నిర్వహించారు. బడీఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని తెలియచెప్తుతూ ప్రభుత్వం కల్పించే పౌకర్యాలు, వసతుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూపరెడ్డి, ఉపాధ్యాయులు పాపిరెడ్డి, సహదేవి, దేవేందర్, బాలాజీ, ఎస్ఎంసి చైర్మెన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

10న లోక్ ఆదాలత్

నవతెలంగాణ-పెద్దవూర

ఈ నెల 10వ తేదీన కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ పరమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీ చేసుకునే ఇరు వర్గాలు జూన్ 10 వరకు సంబంధిత పోలీసు స్టేషన్‌కి హాజరై వారిని కోర్టులో ప్రవేశపెట్టి, ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయించడం జరుగుతుందనీ తెలిపారు. దీనికోసం ఫిర్యాదుదారుడు, నేరస్తుడు ఇద్దరు తమ ఆధార్ కార్డులని తీసుకుని పోలీసు స్టేషన్‌కి రావాలని సూచించారు.

నూతన ఐఏఎస్‌కు సన్మానం

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఇటీవలే వెల్లడించిన సివిల్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు పొంది ఐఏఎస్‌గా సెలెక్ట్ అయిన దామెర హిమవంశీని గురువారం ఎస్సీ, ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంపెల్లి బిక్షపతి, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నతంగా చదవాలని, అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్, చిత్రాం శ్రీనివాస్, మిత్రాస్ యూనియన్ నాయకులు కంబాలపల్లి శ్రీకాంత్, నియోజకవర్గ ఇన్చార్జ్ కుదుతల నాగరాజ్, స్టీరింగ్ కమిటీ నాయకులు గన్నేపల్లి వెంకటేష్, పెరిక నాగరాజు, పట్టణ అధ్యక్షులు అలంపల్లి కొండల్, వృద్వి, పెరిక సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కోలాట కళాకారులకు చీరలు పంపిణీ

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని నేరళ్ళపల్లి గ్రామానికి చెందిన 40 మంది మహిళ కోలాట కళాకారులకు నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ. గఫార్ తన సొంత ఖర్చులతో గురువారం చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చనబోయిన రమేష్, షేక్ హుస్సేన్, మాదగొని శ్రీశైలం, పాలె చైత్రయ్య, బర్రి యాదయ్య, పొగకు సైదులు, చాంద్ పాషా, సయ్యద్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సైదులు, ఏడ్ల శ్రీశైలం తదిరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
శుక్రవారం 09 జూన్ 2023

నూతనవధూవరులు నిండా నూరేండ్లు చల్లగా ఉండాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-మద్దిరాల

నూతన వధూవరులు నిండానూరేండ్లు చల్లగా ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి ఆకాంక్షించారు.గురువారం మండలకేంద్రానికి చెందిన నెల్లుట్ల సోమయ్య ప్రమీల దంపతుల ద్వితీయ కుమారుడు నెల్లుట్ల నవీన్ వివాహ మహోత్సవానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.ఆశీర్వదించిన వారిలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గసభ్యులు నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, దండ వెంకట్‌రెడ్డి, రైతుసంఘం నాయకులు రజిత, నెల్లుట్ల రాజు, శ్యామ్ తదితరులు ఉన్నారు.



తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్‌కు మాతృ వియోగం

నవతెలంగాణ-తుంగతుర్తి

మండలపరిధిలోని రావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ కేతిరెడ్డి గోపాల్‌రెడ్డి మాతృమూర్తి మనోహరమ్మ(91) అనారోగ్యంతో గురువారం మరణించారు.ఈ మేరకు ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండసీతయ్య, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్,నాయకులు కటకం వెంకటేశ్వర్లు,తునికి సాయిలు,ప్రసాద్,మనోజ్, సోమయ్య, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

11న సీపీఐ ప్రజాగర్జనను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 11న, కొత్తగూడెం జిల్లాకేంద్రంలో జరిగే సీపీఐ,ప్రజాగర్జన, బహిరంగసభకు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము కోరారు.గురువారం మండలకేంద్రంలో నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారంలోకి వచ్చిన తర్వాత దేశ,రాష్ట్ర రాజకీయ ఆర్థిక పరిస్థితులు చిన్నాభిన్న మయ్యాయన్నారు.దేశంలో మోడీ, అమిత్‌షా, ఇద్దరు మాత్రమే ఈ దేశాన్ని పరిపాలిస్తున్న నాయకులుగా చలామణి అవుతూ, భారతదేశ సంపదనంతా, కార్పొరేటర్ రంగాలకు, అప్పజెప్పి, ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని ప్రయివేట్‌పరం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఖమ్మంపాటి అంతయ్య, రేగటి లింగయ్య, పొదిలలింగయ్య, ఐతరాజు లింగయ్య, రామలింగం,వెంకటమ్మ, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.



పేద కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నాగారం

మండలంలోని పేరబోయినగూడెం గ్రామానికి చెందిన దాసరి సందీప్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పేరబోయినగూడెం సర్పంచ్ తిగుళ్ల స్వరూప - ప్రశాంత్ గురువారం సందీప్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులకు రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.ఈఈ కార్యక్రమంలో దాసరి రమేశ్, చాగంటి శ్రీను, వీరేష్, భిక్షం, శాంతికుమార్, వెంకన్న పాల్గొన్నారు.



ప్రతికార్యకర్తా సైనికుల్లా పనిచేయాలి

• మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రతి కాంగ్రెస్ కార్యకర్తా సైనికులా పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. 11 వ వార్డు రాయినిగూడెంకి చెందిన కాంగ్రెస్ నాయకుడు యలగబోయిన మధు జన్మదిన వేడుకల సందర్భంగా గురువారం స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలు నమ్మిన సిద్ధాంతం కోసం పాటు పడాలన్నారు.ప్రతి ఒక్కరు రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కొప్పుల వేణారెడ్డి, చకిలం రాజేశ్వరరావు, లింగసామి, కరుణాకర్‌రెడ్డి, నరేందర్ నాయుడు,యువ నాయకులు ఎడ్ల వెంకన్న, ఎల్గూరి వీరయ్యగౌడ్, సింగం నరేష్, పల్లపు భాస్కర్, ముత్తిరాజు, సురేష్, శేఖర్, ఉపేందర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షకు ఐఏఎస్ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బీసీ, వికలాంగ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె.శంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రాజేంద్రనగర్‌లోని ఎస్టీ స్టడీ సర్కిల్‌లో రెసిడెన్షియల్ విధానంలో సివిల్ సర్వీసెస్ శిక్షణ కోసం ప్రవేశానికి ఈనెల 9 నుంచి జులై 7 వరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.వార్షికాదాయం రూ.3లక్షల్లోపు ఉండి అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అభ్యర్థులు సీశాట్-2024 పరీక్ష రాసేందుకు అన్ని అర్హతలు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తులు https://studycircle.cgg.gov.in ద్వారా ఆన్‌లైన్‌లో చేసుకోవాలని, పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు.

భూ వివాదంలో ఇరువర్గాలపై కేసు నమోదు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

భూ వివాదంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట్‌రెడ్డి గురువారం తెలిపారు హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం డిఎల్ వంశీధర్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ బైపాస్ రోడ్డు రామలక్ష్మీపురం రోడ్డు నందు గల 562 సర్వేనెంబర్‌లో భువనగిరి నీలిమ పేరు మీద ఉన్న భూమికి హద్దులు నిర్ణయించడం కోసం రైతుల సమక్షంలో సర్వే చేయుటకు మాట్లాడుతున్న సమయంలో ఇరువర్గాలు ఘర్షణకు దిగినట్లు తెలిపారు.పట్టణానికి చెందిన భువనగిరి నీలిమ పచ్చిపాల చంటి సతీష్ నాని ఒక వర్గం గాను దొంతి రెడ్డి చైతన్య మానకూరి కవిత పస్యాపద్మ మావిడి వెంకటేశ్వర్లు మరొక వర్గంగా ఏర్పడి కొట్టుకోగా కేసు నమోదు చేశామన్నారు.

దాడి కేసులో ఒకరికి జైలుశిక్ష, రూ.6 వేల జరిమానా

నవతెలంగాణ-తుంగతుర్తి

దాడి కేసులో నిందితుడు వజ్జె లింగయ్యకు ఒక ఏడాది3 నెలలపాటు జైలుశిక్ష,రూ.6వేల జరిమానా విధిస్తూ జూనియర్ సివిల్ జడ్జి రాచర్ల శాలిని గురువారం తీర్పు ఇచ్చారు.వివరాల్లోకెళ్తే తిరుమలగిరి మండలం అనంతారం గ్రామానికి చెందిన వజ్జె లింగయ్య, వజ్జె పరమేష్‌లు సెప్టెంబర్ 2015లో భూమి పంచాయితీ విషయంలో నేరస్తుడైన వజ్జె లింగయ్య తన తమ్ముడు వజ్జె పరమేష్‌పై గొడ్డలితో దాడి చేయగా అప్పటి ఎస్సై రాజు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ మేరకు దాడి రుజువు కావడంతో ఏడాది 3 నెలలపాటు జైలుశిక్షతో పాటు రూ.6వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు.పబ్లిక్ ప్రాసిక్యూటర్ హేమలత వాదోపవాదాల తదుపరి తీర్పు వెల్లడించనైనది.

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

• మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట

మత్స్యకారులను ఆర్థికంగా ఎదగడానికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో దోహదపడుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ శ్రీనివాస్ తెలిపారు.గురువారం స్థానిక పబ్లిక్‌క్లబ్ గార్డెన్‌లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మత్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ స్టాల్స్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మత్స్యకార కుటుంబాలకు ఎన్నో పథకాలను పెట్టి ప్రోత్సహించిందని పేర్కొన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సారథ్యంలో సూర్యాపేట మత్స్యకారులకు, సొసైటీల ద్వారా చెరువులో ఉచితంగా చేప పిల్లలు అందజేసి ఆదాయాన్ని వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడ్డారని తెలిపారు. అనంతరం ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించి, చేపలతో చేసిన వంటకాలను రుచి చూసి వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సురేష్ కుమార్, జిల్లా



మత్స్య శాఖ అధికారి రూపేందర్‌సింగ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఈ.యాదగిరి, ముదిరాజ్ సంఘంమహిళా అధ్యక్షురాలు దండురేణుక, కౌన్సిలర్ ఎలుగు వెంకన్న, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తినష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-తుంగతుర్తి

తనకు ఆస్తినష్టం కలిగించిన వారిపై చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి మండలకేంద్రానికి చెందిన షేక్‌భేగంబీ కోరారు.గురువారం ఆమె విలేకర్లతో మాట్లాడారు.తన భర్త ఖాశీం కు సర్వే నెంబర్ 183లో తుంగతుర్తి గ్రామ శివారులో 2.38 గుంటలు భూమి కలదన్నారు.ఈ భూమిని 1994లో షేక్ హైదర్ హలీ(తన భర్త అన్నగారు) నుండి షేక్ బేగంబీ కొనుగోలు చేసిందన్నారు.2013 లో నూతన పట్టా పాస్ పుస్తకం షేక్ బేగంబీ పేరు మీద వచ్చింది.నాటినుండి నేటి వరకు వారి ఆధీనంలోనే ఉందన్నారు.రెండేండ్ల కింద భేగంబీ తన వ్యవసాయ క్షేత్రానికి కడీలతో ఫెన్సింగ్ చేయించిందన్నారు. ఇటీవల కొంతమంది దుండగులు ఆ వ్యవసాయ భూమి తమదే అంటూ కడీల ఫెన్సింగ్‌ను దాదాపు రెండు లక్షల రూపాయల వరకు నష్టం కలిగించారని, దీనికి కారణమైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.ఆస్తి నష్టపరిచిన వారు షేక్ మదార్ తండ్రి లతీఫ్,షేక్ మైబూబ్ భాష తండ్రి మైబెల్లి,షేక్ నజీర్ తండ్రి దస్తగిరి,షేక్ గౌస్ తండ్రి యాకూబ్‌ఆలీ, షేక్ మున్ని భర్త మదార్, షేక్ జానీ తండ్రి అబ్బాస్ అలీ మరు ఆరుగురు కలిసి నష్టపరిచారన్నారు.ఆడ మనిషిని కూడా చూడకుండా భయభ్రాంతులకు గురి చేస్తూ, ఇంకోసారి ఈ వ్యవసాయ క్షేత్రంలో కనిపించినట్లయితే చంపి పూడ్చి పెడతామని బెదిరించారని వాపోయారు. వారితో తనకు ప్రాణహాని ఉందని ఎలాగైనా కాపాడి తనకు న్యాయం చేయాలని కోరారు.

సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని ధర్నా

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

సువెన్ ఫార్మాకంపెనీని సీజ్ చేయాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు.ఈవిషయమై గురువారం సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా చేసి, ఏఓ శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సువెన్ ఫార్మాకంపెనీని 1989 లో జాస్తి వెంకటేశ్వరరావు కోటి రూపాయల పెట్టుబడితో 10 ఎకరాల్లో విస్తరించి ఇక్కడ వచ్చిన లాభాలతో ఆంధ్రా,తెలంగాణ ప్రాంతాలలో అనేక ఫార్మా కంపెనీలు స్థాపించారన్నారు.అమాయక గిరిజనుల వద్ద రూ.లక్ష నుండి రూ.3లక్షలకు ఎకరం కొని 100 ఎకరాలు చేసి ఆ కంపెనీని రూ.6500 కోట్లకు విదేశీ కంపెనీకి అమ్ముకొని అమాయక గిరిజనులను మోసం చేశాడని ఆరోపించారు.2018 నుండి మరో కొత్త ప్లాంట్ ఓపెన్ చేయాలని చూస్తున్నారని, ఇది పొరపాటున బ్లాస్ట్ అయితే చుట్టూ 10 కిలో మీటర్లు శ్మశానమవుతుందన్నారు.దీంతో పాటు ఇక్కడ ఉన్న భూమి, నీరు, గాలి కాలుష్యం వల్ల ఇక్కడ పండే పంటలు కలుషితమై ఇక్కడి ప్రజలు కిడ్నీ, ఊపిరితిత్తులు మరియు ఇతర వ్యాధులతో బాధపడుతున్నారన్నారు.జాస్తి వెంకటేశ్వర్‌రావుకు లాభం రూ.6500 కోట్లలో రూ.3250 కోట్లు కంపెనీ వల్ల నష్టపోయిన కుటుంబాలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న



సువెన్ ఫార్మా కంపెనీని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా రాంజీ, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షులు చంద్రకళ, సహాయ కార్యదర్శి సంతోషిమాతా,ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు జీవన్, వాజీద్, వీరబాబు, పీడీఎస్‌యూ నాయకులు సింహాద్రి,మానస, శైలజ,పద్మపుష్ప, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-సూర్యాపేట

సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏం సాధించిందని తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తుందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు.గురువారం స్థానిక తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆనాడు ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హయాంలో దామోదర్‌రెడ్డి కృషితో శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు ద్వారా సూర్యాపేట ప్రాంతం సస్యశ్యామలమైందన్నారు.90 శాతం పూర్తయిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువకు కేసీఆర్ ప్రభుత్వం 1,000 కోట్లు కేటాయించినట్టయితే నల్లగొండ జిల్లా సస్యశ్యామలం అయ్యేదని పేర్కొన్నారు. చెరువుల పండుగ పేరుతో ప్రతి గ్రామ పంచాయతీకి కొంత డబ్బు కేటాయించి మాంసంతో విందులకు అయ్యే అదనపు ఖర్చు సర్పంచులు భరించాల్సి వస్తుందని స్పష్టం చేశారు.భారత్ జోడో యాత్ర అనంతరం రాహుల్‌గాంధీ ప్రతిష్ట పెరిగి,కాంగ్రెస్ విజయాల బాట పట్టిం



దన్నారు.రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్‌ను ప్రజలు బంగాళాఖాతంలో వేయడం మాత్రం ఖాయమన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా మాజీ టీడీపీ వాణిజ్య సెల్ అధ్యక్షులు మిట్టకోల సతీష్ టీడీపీకి రాజీనామా చేసి పటేల్ రమేశ్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.





ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో గురువారం ఘనంగా బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వేద పండితులచే నిర్వహించిన చండీయాగం అనంతరం గ్రామంలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు.ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేశానంపూడి సైదిరెడ్డి వేర్వేరుగా ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాసనాల నాగసైదులు, ఎంపీటీసీ చీకూరి రాజు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంగల్‌రెడ్డి కోటిరెడ్డి, వెంగల్‌రెడ్డి కృష్టారెడ్డిల ఇండ్లకు వెళ్లి పరామర్శించారు.

లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన పట్టణంలోని కోర్టులో నిర్వహించే మెగా లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మెన్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి ఎన్.శ్యామ్‌సుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.భవ్య గురువారం ఒక ప్రకటనలో కోరారు.లోక్‌అదాలత్‌లో రాజీ పడదగిన కేసులలో రాజీ చేసుకొని కక్షిదారులు తమ సమయాన్ని, ధనాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు.జడ్జి శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ సభ్యులుగా పీడీఎం కోర్టుకు తమ్మినేని హనుమంతరావు, ఆవుల మల్లికార్జునరావులను, ఏడీఎం కోర్టుకు ఎన్.పద్మ, ఎం.సంధ్యలను లోక్ అదాలత్ సభ్యులుగా నియమించామని తెలిపారు.

కులవృత్తిదారులు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

చేతివృత్తులు, కులవృత్తుల వారు ప్రభుత్వ ఆర్థికసాయం కోసం ఈనెల 6 నుండి 20వ తేదీ వరకు ప్రభుత్వం పూర్తి సబ్సిడీతో అందించే ఒక లక్ష రూపాయల రుణం కోసం మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ ఆర్థికసాయం కావాల్సిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు,పాన్‌కార్డు, బ్యాంకు ఖాతా, రేషన్‌కార్డు, పాసుఫొటోతో బీసీ, ఎంబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.18 నుండి 55 ఏండ్ల వయసున్న వారు అర్హులన్నారు.ఐదేండ్ల నుండి రూ.50 వేలకు పైగా ప్రభుత్వ ఆర్థికసాయం పొందిన వారు అనర్హులన్నారు. కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఏప్రిల్ 2021 తదుపరి తీసుకుని ఉండాలన్నారు.ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసహాయాన్ని కులవృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పసునూరులో ఉత్సవవిగ్రహాల ఊరేగింపు

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని పసునూరు గ్రామంలో శ్రీ భ్రమరాంబిక మల్లికార్జునస్వామి దేవాలయ పునర్‌ప్రతిష్ఠా కార్యక్రమంలో భాగంగా గురువారం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మంగళ హారతులతో స్వామివార్లకు నీరాజనం పలికి కొబ్బరికాయలు కొట్టారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సాలయ్య,ఆలయ కమిటీ చైర్మెన్‌పొదల రమేశ్,వైస్‌చైర్మెన్ బిక్కి శ్రీను, గుండు శ్రీను, కమిటీ సభ్యులు నల్లగంటి మల్లయ్య, చిత్తలూరి వెంకన్న పాల్గొన్నారు.

ఘనంగా చెరువు పండుగ సంబురాలు

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో చెరువు పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్కృతిసంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ బోనాల పండుగలు నిర్వహించి చెరువుల వద్ద వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, తహసీల్దార్ జమీరోద్దీన్, ఎంపీడీఓ ఇందిర, అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్‌దే

నవతెలంగాణ-తుంగతుర్తి

చెరువులో నీళ్లు ఉంటేనే సకలజనులు సంతోషంగా ఉంటారని, భూగర్భజలాలు పెరిగి రైతన్నకు ఎంతో ఉపయోగం జరుగుతుందని ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్ అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చెరువు కట్ట వద్దకు బోనాలు బతుకమ్మలతో ఊరేగింపుగా బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు.ఈ మేరకు చెరువుల గురించి తెలియని వారు తెలంగాణ సంస్కృతిని చిన్నాభిన్నం చేశారని, ఆటపాటలనే కాదు, సంస్కృతిసంప్రదాయాలను అటకెక్కించిన పాలకులకు బుద్ధి చెప్పేలా తెలంగాణ



కోదాడలో...

చరిత్రను తిరగరాసేందుకు మన సీఎం కేసీఆర్ నడుం బిగించారన్నారు.అనంతరం గ్రామ ప్రజలకు వనభోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి, గుండగాని దుర్గయ్య, గుండగాని శ్రీనివాస్, సూర్య ప్రకాష్, శ్రీహరి, వీరన్న పాల్గొన్నారు.

చివ్వెంల : తెలంగాణ రాష్ట్ర అవతరణ 9 సంవత్సరాలు పూర్తి చేసుకుని 10వ సంవత్సరంలో అడుగు



తుంగతుర్తిలో...

పెడుతున్న సందర్భంగా చెరువుల పండుగలో భాగంగా మండలవ్యాప్తంగా మహిళలు బతుకమ్మలు బోనాలు ఎత్తుకొని ఆటపాటలతో నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మీ, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, భూక్యా రాజ్యలక్ష్మి నాగునాయక్ పాల్గొన్నారు.

పాలకవీడు: ప్రభుత్వం తీసుకొచ్చిన అనేక రైతు సంక్షేమ పథకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే



నాగారంలో...

శానంపూడి సైదిరెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బొత్తలపాలెంలో చేపట్టిన చెరువుల పండుగ నిర్వహించారు.మహిళలు కోలాటం, బతుకమ్మలు పేర్చటం, బోనాలు ఎత్తడంతో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 170 కోట్లతో ఈ ప్రాంతంలో లిఫ్టు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయకట్టు చివర ప్రాంతానికి ఇది వరంలా మారనుందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ భోగాల



పాలకవీడులో...

వీరారెడ్డి, ఉపసర్పంచ్ వెంకటయ్య, ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టపాటి అంజిరెడ్డి, పీఏసీఎస్ సత్యనారాయణరెడ్డి, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీడీవో వెంకటాచారి, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అందే లక్ష్మీనారాయణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ పాల్గొన్నారు.

కోదాడరూరల్: మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఊరూరా చెరువుల పండగ ఘనంగా గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల పరిధిలో రెడ్లకుంట గ్రామంలో సర్పంచ్ సాధినేని లీలా అప్పారావు



చివ్వెంలలో...

ఆధ్వర్యంలో బొడ్రాయి వద్ద పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపీపీ మల్లెలరాణి బ్రహ్మయ్య, ఎంఈఓ సలీం షరీఫ్, కార్యదర్శి నాగలక్ష్మి, స్వాతి, ఏపీఓ టానియా, ఈసీ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు అర్.శ్రవణ్‌కుమార్, మల్లెలపుల్లయ్య, ఉపేందర్, గుప్త, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నాగారం :మండలపరిధిలోని అన్ని గ్రామాలలో చెరువుల పండుగ ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బతుకమ్మలు బోనాలతో డప్పుల చప్పులతో ఊరేగింపుగా కట్టమైసమ్మ వద్దకు వెళ్లి తల్లికి బోనాలు సమర్పించి బతుకమ్మలు చెరువులో వదిలారు. అనంతరం మైసమ్మతల్లికి యాటపోతును సమర్పించి కట్టపైన వనభోజనాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, పీఆర్ డీఈ కొండయ్య, ఇరిగేషన్ డీఈ పిచ్చయ్య, ఎంపీడీఓ శోభారాణి, సూపరింటెండెంట్ ముత్తయ్య,సర్పంచులు యారాల నర్సింహారెడ్డి, వేల్పుల సాలయ్య,మాల్యాలఈశ్వరమ్మ, కుంటపల్లి సుధాకర్, షేక్‌నాగుల్‌మీరా, గట్టు నర్సింహారావు,బిల్లా, పుష్పమాల, సత్తిరెడ్డి, పేరాల సరిత యాదగిరి, పసుపులేటి ప్రేమలత వెంకటరెడ్డి,బోయిని శోభ లింగమల్లు చిప్పలపల్లి స్వప్న, కుంభం కరుణాకర్, ధరావత్ గణేష్, తిగుళ్ల స్వరూపప్రశాంత్ పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
శుక్రవారం 09 జూన్ 2023

10న కలెక్టరేట్‌లో సుపరిపాలనా దినోత్సవం

●కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 10న ఉదయం 10గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో సుపరిపాలనా దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్టు కలెక్టర్ పమేలా సత్పతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ప్రజలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు అందరూ హాజరుకావాలని కోరారు.

కొలతలతో సంబంధం లేకుండా కూలీలకు రూ.272 చెల్లించాలి

●వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ

నవతెలంగాణ -భువనగిరి రూరల్



కొలతలతో సంబంధం లేకుండా ఉపాధి హామీ కూలీలకు చట్ట ప్రకారం రూ.272 చెల్లించి, ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచి, రోజు కనీస కూలి రూ. 600 ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ, పీపుల్స్ మానిటరింగ్ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగ శివలింగం, బీకేఎంయూ జిల్లా అధ్యక్షులు ఉప్పల ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్ట పరిరక్షణ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2005లో అనేక ప్రజా సంఘాలు వామపక్ష పార్టీల పోరాటల ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం ఎత్తివేయాలని కుట్ర చేస్తూ ఏటేటా కేంద్ర బడ్జెట్లో నిధులు తగ్గిస్తోందన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం 333 జీవో తెచ్చి ఉదయం సాయంత్రం ఫొటో అప్లోడ్ చేయాలని, కూలీల జాబు కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ఫోన్ నెంబర్లను ఆన్‌లైన్‌లో లింక్ చేయాలని కొత్త నిబంధనలు పెట్టి ఉపాధి లేకుండా దూరం చేస్తోందన్నారు. రోజుకూలి కనీసం రూ.600 పెంచాలని, సంవత్సరానికి ప్రతి మనిషికి 200 రోజులు పని దినాలు కల్పించాలని, కేంద్ర బడ్జెట్లో 2.64 వేల కోట్లు కేటాయించాలని, పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలైన టెంటు ,మంచినీళ్ల ,మెడికల్ కిట్టు, ఏర్పాటు చేయాలని, మున్సిపల్, కార్పొరేషన్, విలీన గ్రామాల్లో కూడా ఉపాధి పని కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్‌డీఓ పీడీ నాగిరెడ్డి కివినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, దళిత సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి సందెల రాజేష్ ,డీబీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షురాలు భాగ్య, వ్యకాస సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్, పల్లెర్ల అంజయ్య, సల్లూరి కుమార్, జిల్లా సహాయ కార్యదర్శులు సిరిపంగి స్వామి, కూకుట్ల చొక్కాకుమారి, బీకేఎంయూ జిల్లా ఉపాధ్యక్షులు సల్ల బిక్షపతి, గాదగోని మాణిక్యం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బోయ యాదయ్య, దొడ్డి బిక్షపతి, కొండాపురం యాదగిరి, బొమ్మ కంటి లక్ష్మీనారాయణ , గడ్డం సుదర్శన్, ఎన్‌పీఆర్‌డీ జిల్లా ఉపాధ్యక్షురాలు కొత్త లలిత, ప్రజాసంఘాల నాయకులు కూకుట్ల కృష్ణ, సత్తిరెడ్డి, దేవరాజు, ఎల్లయ్య, భారతమ్మ పాల్గొన్నారు.

పిడుగుపాటుకు ఏడు మేకలు మృత్యువాత



నవతెలంగాణ -వలిగొండ రూరల్

మండల పరిధిలోని గురునాథ్ పల్లి గ్రామంలో గండు మల్లయ్య కి చెందిన ఏడు మేకలు పిడుగుపాటుకు గురై మృత్యువాత పడ్డాయి.వాటి విలువ సుమారు 60వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు.

పుస్తె, మెట్టెలు బహూకరణ

నవతెలంగాణ -భువనగిరి రూరల్



భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన నల్ల మాస నరసింహ లక్ష్మి ఏకైక కూతురు కళ్యాణి కి నరేందర్ గౌడ్ వివాహానికి పుస్తె మట్టలు , రేపాక నరసమ్మ నరసింహ ఏకైక కూతురు సంధ్య అశోక్ వివాహమునకు గ్రామ సర్పంచ్ కల్పనా శ్రీనివాస్ చారి పుస్తె మట్టలు రెండు కుటుంబాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కంచి మహేష్, నల్ల మాస కృష్ణ, లావణ్య, నరసింహ, లక్ష్మి , రేపాక, బిక్షపతి, దుర్గమ్మ లు పాల్గొన్నారు.

స్నేహితుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని మంతపురి గ్రామానికి చెందిన దంతూరి వెంకటేష్ తల్లి ఇటీవల తీవ్ర అనారోగ్యంతో మరణించగా అతని బాల్యమిత్రులు 2001-02 పదవ తరగతి చదివిన విద్యార్థులు విషయం తెలుసుకొని తమ వంతు గా రూ.19600 ఆర్థిక సహాయం గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంతం కృష్ణ ,పేరేపు సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

నవతెలంగాణ- ఆలేరు రూరల్



మండలంలోని శర్బనాపురం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ బోడ యాదలక్ష్మి గురువారం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు . చిన్నారులకు అన్నప్రాసన్నం చేయించారు.ఈ కార్యక్రమంలో తల్లులు భాగ్యలక్ష్మి ,హారిక ,అనూష విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూనూరులో కట్ట మైసమ్మకు బోనం

నవతెలంగాణ భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని కూనూరు గ్రామంలో గురువారం దశాబ్ది ఉత్సవాలలో భాగంగా చెరువు కట్టపై వెలసిన కట్ట మైసమ్మ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, సర్పంచ్ మురళీకృష్ణ, ఎంపీటీసీ పాశం శివానంద్, ఉప సర్పంచ్ గుండ్ల శ్రీనివాస్, సెక్రెటరీ పరమేష్, వి ఆర్ ఎ అర్చన, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సామాజిక స్పృహ ఉండడమే మల్లేశంకు నివాళులు

●సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ

నవతెలంగాణ - భువనగిరి

సామాజిక స్పృహలు ప్రజలు కలిగి ఉండడమే కొలుపుల మల్లేశంకు నిజమైన నివాళులు అర్పించినట్లని సీపీఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ తెలిపారు. గురువారం పట్టణంలోని హనుమాన్ వాడలో కొల్పుల మల్లేశం 33వ వర్ధంతి పురస్కరించుకొని ఆ పార్టీ ఆధ్వర్యంలో స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ నేడు దేశంలో మత, కుల రాజకీయాల నడుస్తున్నాయన్నారు. 70 ఏండ్ల కిందటనే కొలుపుల మల్లేశం మతాలకు, కులాలకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు.పేద ప్రజలకు నివాస గృహాల కోసం ఎర్రజెండాలు పాతిన యోధుడని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ నాయకులు కొలుపుల వివేకానంద, బందెల ఎల్లయ్య, బర్ల వెంకటేష్, వడ్డే కృష్ణ, పల్లెర్ల గంగయ్య, నరాల నరసింహ, ఆరే విజయకుమార్, అజయ్ సింగ్, ప్రజానాట్యమండలి కళాకారులు ముత్యాలు, హనుమంతు, భాగ్య, లలిత పాల్గొన్నారు.

తంగళ్లపల్లి రవికుమార్ పుట్టినరోజువేడుకలు

నవతెలంగాణ -భువనగిరి

పిసిసి సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ పుట్టినరోజు సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ అరెకట్కే ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కేక్ కటింగ్ మరియు పండ్ల పంపిణీ కార్యక్రమం జరిగినది ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు హేరే కార్ శ్రీను పిట్టల బాలరాజ్ వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటున్నాను హేరే కార్ గజానంద్ గట్కరి శ్రీకాంత్ టిల్లు ఎండి కరీం ఎం రాము నవీన్ రాకేష్ రాహుల్ శ్రీను పాల్గొన్నారు.

ఫిష్‌ఫుడ్ ఫెస్టివల్

నవతెలంగాణ- భువనగిరి

స్థానిక జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించిన ఫిష్ ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా గురువారం కార్యక్రమాన్ని ఫిషరీస్ రాష్ట్ర అధ్యక్షులు పిట్టల రవీందర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు చేప పిల్లలను పెద్ద మొత్తంలో ఆంధ్రా నుండి దిగుమతి చేసుకునే వారమని ప్రస్తుతం స్థానికంగా పిల్లల ఉత్పత్తిని చేపడుతున్నామన్నారు' ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ పమేల సత్పత్తి మాట్లాడుతూ మిషన్ కాకతీయ ద్వారా చెరువులను పెద్ద ఎత్తున పూడికలు తీయడంతో మత్స్య సంపద ఉత్పత్తి పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎంపీపీ, జెడ్పీటీసీ ,జిల్లా గ్రంథాలయం చైర్మెన్ జాడల అమరేందర్. ,జిల్లా ఫిషరీస్ ఆఫీసర్ రాజారాం పాల్గొన్నారు.

17,18తేదీల్లో ఐలూ రాష్ట్ర మహాసభలు

నవతెలంగాణ - భువనగిరి

ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర మహాసభలను ఈ నెల 17,18తేదీల్లో భువనగిరిలో నిర్వహించనున్నట్టు ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మామిడి వెంకట్‌రెడ్డి, ఎండి.ఇస్మాయిల్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ఆహ్వాన సంఘం సమావేశం నేడు ఉదయం 1గంటలకు బార్‌అసోసియేషన్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సమావేశానికి బార్ కౌన్సిల్ సభ్యులు , ఐలూ రాష్ట్ర కార్యదర్శి కోల్లి సత్యనారాయణ గారు,ఆహ్వాన సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య హాజరుకానున్నట్టు తెలిపారు.

ఘన సన్మానం

నవతెలంగాణ- ఆలేరు రూరల్



తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షులు యాదాద్రి టెంపుల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ రామారావును మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కందుల రామన్ గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు..

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని తూర్పు గూడెం గ్రామానికి చెందిన కోరుకొప్పుల రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల ఐలయ్య గురువారం పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు లగ్గాని మురళి ,ఉపాధ్యక్షుడు గజరాజుల బుచ్చిరాములు, ఫౌండేషన్ సభ్యులు తండా నర్సింలు, ఉపేందర్ , నరేష్, చంద్రగిరి ,సంపత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన గొంగిడి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



మండల కేంద్రంలో గురువారం ఆలేరు పట్టణం లోని ఇమ్మడి నరసింహారెడ్డి ,దినేష్, దొంతిరి,పద్మావతి, ఏఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగిన పలు వివాహ వేడుకల్లో ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి దంపతులు పాల్గొని నూతన వధూవరులులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు పాల్గొన్నారు.

ధ్వంసమైన ఇండ్ల పరిశీలన



నవ తెలంగాణ -వలిగొండరూరల్

వలిగొండ మండలం పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో బుధవారం సాయంత్రం గాలి దుమారం సృష్టించిన బీభత్సవానికి ధ్వంసమైన ఇండ్లను గురువారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాధితులను అన్ని విధాల ఆదుకుంటానని, పూర్తిగా ధ్వంసమైన రేకులు కొట్టుకుపోయిన ఇండ్లకి 50 వేల రూపాయలను పాక్షికంగా ధ్వంసమైన ఇండ్లకు 25వేల రూపాయలను తన సొంత డబ్బులను అందజేస్తానని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇల్లు కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం వెంటనే తక్షణ సహాయం అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరుంధతి రమేష్ రెడ్డి, ఎంపీటీసీ నోముల మల్లేష్, రేపాక ప్రదీప్ రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, ఎమ్మార్వో గణేష్ నాయక్, ఎంపీడీవో గీతారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, గరిసె రవి, మాజీ ఎంపీటీసీ గాడి పల్లి యాదయ్య, బోళ్ల శ్రీనివాస్, సతీష్ వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, బత్తిని సహదేవ్, తదితరులు పాల్గొన్నారు.

ఈఎంఆర్ఐ గ్రీన్‌హెల్త్ సర్వీసెస్ 108లో ఉద్యోగ అవకాశాలు

నవతెలంగాణ -భువనగిరి రూరల్

108 వాహనాలపై అత్యవస సేవలందించడానికి ఈఎంటీ పోస్టులకు ఆసక్తి కలిగిన అభ్యర్థులు నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ నసీరుద్దీన్ ప్రకటనలో తెలిపారు. ఈఎంటీ (ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్) ఉద్యో గానికి సైన్స్ గ్రూపుల్లో డిగ్రీ (డిప్లొమా ఇన్ ఈఎంటీ, బీఎస్సీ(బీసీబీ), జీయన్ఎం, ఇంటర్ బిపిసి చేసి ఎ న్ మ్ చేసిన వారు ,ఇతర పారామెడికల్ కోర్సు) చేసి 30 సంవత్సరాలలోపు ఉన్న వారు అర్హులన్నారు. ఎం పికైన వారికి ట్రెనింగ్ (శిక్ష ణ కాలం) 60 రోజులు ఉంటుందన్నారు. జూన్ 13వ తేదీన మంగళవారం రోజున భువనగిరి జిల్లా ఆసుపత్రి 108 కార్యాలయం నందు సంప్రదించగలరనీ, అర్హులైన అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లతో పాటు ఒక సెట్ జీరాక్స్ తో రాగలరు. పూర్తి వివరాల కోసం 9948538540, 80008935522 సంప్రదించాలని సూచించారు.

ఊరూరా చెరువుల పండగ కార్యక్రమాలు



నవతెలంగాణ- వలిగొండ రూరల్

మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఊరూరా చెరువుల పండుగ వేడుకలు నిర్వహించారు. వర్కట్ పల్లి గ్రామానికి జిల్లా ప్రజా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ మీసాల శేఖర్,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.మొగిలిపాక గ్రామంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థాన మాజీ చైర్మెన్ ముద్దసాని కిరణ్ రెడ్డి , గ్రామ సర్పంచ్ శశికళ రెడ్డి,ఉపసర్పంచ్ నర్సింహ,మాజీ సర్పంచ్ శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ విష్ణుచారి,ఇంఛార్జి సెక్రటరీ జాని,తదితరులు పాల్గొన్నారు.



భువనగిరిరూరల్ : మండలంలోని అనాజిపురం గ్రామంలో దశాబ్ద ఉత్సవాలలో భాగంగా గురువారం చెరువుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగాఎంపీడీవో నరేందర్ రెడ్డి హాజరై, మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ (సిపిఎం నాయకురాలు) ఏదునూరి ప్రేమలత మల్లేశం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షురాలు గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ మైలారం వెంకటేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్:మండలంలోని శర్బనాపురం, కొలనుపాక, రాఘవాపురం, కొల్లూరు, తూర్పు గూడెం ,గొలనుకొండ టంగుటూరు, సారాజుపేట, శ్రీనివాసపురం, పటేల్ గూడెం గ్రామాలలో ఊరూరా చెరువుల శతాబ్ది ఉత్సవాలు గ్రామ సర్పంచులు నిర్వహించారు. ఈ సందర్భంగా కట్ట మైసమ్మకు పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు బతుకమ్మలు పేర్చి పాటలు పాడారు .అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమంలో సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి .బక్క రాంప్రసాద్ ,కోటగిరి జయమ్మ ,పులగం పద్మ యాదిరెడ్డి ,బైరపాక లక్ష్మి, వంగాల శ్రీశైలం, వడ్ల నవ్య శోభన్ బాబు ,బండ పద్మ పర్వతాలు, ఉప సర్పంచ్ గడ్డమీది నరేష్, పిఎసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం, పంచాయతీ కార్యదర్శి లు కనకరాజు, రాహుల్ రెడ్డి ,మల్లేష్ ,మహేందర్ ,స్వప్న, ఇందిరా, శ్రీలత, తిరుమల చారి ,మీనా, ఉప సర్పంచ్ లు నీల రామన్న ,కంతి మహేందర్, జంపాల సత్యనారాయణ, తండా మైసయ్య ,మామిడాల అనిత అంజయ్య ,పరిదే పద్మ ,వార్డు సభ్యులు మద్దెల భాగ్యలక్ష్మి, సుధ గాని సువర్ణ ,తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో చెరువు వద్ద పండుగ నిర్వహించారు. పోచమ్మ గుడి, కట్ట మైసమ్మ వద్ద పలు గ్రామాల సర్పంచులు పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చెరువుల పండగ ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, సర్పంచ్ నునావత్ అశోక్, ఉప సర్పంచ్ శేఖర్ గ్రామ కార్యదర్శి అవనీత రెడ్డి పాల్గొన్నారు.



ఆలేరుటౌన్ : ఆలేరు పురపాలక సంఘంలోని బహదూర్ పేట పెద్ద చెరువు వద్ద గురువారం తెలంగాణ దశాబ్ది వారోత్సవాలు అంగరంగ వైభవంగా, పండగ గ కట్ట మైసమ్మ దేవాలయం వద్ద మహిళలు బోనాలు సమర్పించిప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మెన్ మొరిగాడి మాధవి వెంకటేష్, పురపాలక కమిషనర్ చక్రపాణి, వార్డు కౌన్సిలర్లు బేతి రాములు, గుత్త సమంతా రెడ్డి,రాయపురం నరసింహులు, జూకంటి శ్రీకాంత్,కౌన్సిల్ సభ్యులు సీసా రాజేష్, బీఆర్ఎస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కుండే సంపత్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కూల వెంకటేష్, సారాబుడ్ల వెంకటరెడ్డి,వసువరి స్వామి, సారా బుడ్ల నరేందర్ రెడ్డి,వీఆర్ఏ,ఉత భాస్కర్, బాల కుమార్ ,స్వామి, మొరిగాడి రమేష్, వస్పరి బాలయ్య,పల్లె మహేష్,ఖమ్మం పేలి రాములు, రాయపురం శేఖర్, కుల శ్రీశైలం, కుల వెంకటేష్, విబికేలు ఆకుల దేవి, సమ్మక్క, ఎలగందుల నవనీత పాల్గొన్నారు.

చెరువుల పండగ పార్టీ కార్యక్రమమా.. ప్రభుత్వ కార్యక్రమమా

●అఖిలపక్షం నాయకులు

నవ తెలంగాణ-మోత్కూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న చెరువుల పండుగ కార్యక్రమం ప్రభుత్వ కార్యక్రమమా లేక పార్టీ కార్యక్రమమా అని మోత్కూర్ అఖిలపక్షం నాయకులు ప్రశ్నించారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ మోత్కూర్ లో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమం ప్రజల భాగస్వామ్యం లేకుండా నిర్వహించారని, ఒక్కొక్కరికి రూ.300 కూలీ, చికెన్ తో భోజనం పెట్టి కార్యకర్తలతో పార్టీ కార్యక్రమంలా నిర్వహించారని విమర్శించారు. తొమ్మిదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి ఏమీ లేదని, ఎన్నికలొస్తున్నందున ఇప్పుడు గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను మభ్యపెడుతున్నారని, చెరువుల పండుగ ఓ దండగ కార్యక్రమమని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా సంబరాలు చేసుకోవడం సిగ్గుచేటని, రానున్న ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో అఖిలపక్షం నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, గుండగోని రామచంద్రు, బయ్యని రాజు, సజ్జనం మనోహర్, బొల్లు యాదగిరి, కూరపాటి రాములు, అన్నెపు వెంకన్న, పుల్కరం మల్లేష్, సిహెచ్.కొమురయ్య, ఎండి.గాలిబ్, డి. సత్యనారాయణ, కొంగరి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

భౌతికవాద సిద్ధాంతాలకు జర్నలిస్టులు దగ్గరగా ఉండాలి

●సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి పిలుపు

నవతెలంగాణ - భువనగిరి



భావ వ్యాప్తి భౌతిక వ్యాప్తికి పరస్పర వ్యతిరేక వైషమ్యాలు ఉన్నాయని వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సమాజానికి ఉపయోగపడే మునుపటి జర్నలిజానికి ప్రస్తుత జర్నలిస్టులు శ్రీకారం చుట్టాలని సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం భువనగిరి పట్టణం లో గల తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల భవనం లో కొలుపుల మల్లేశం స్మారకార్థం జర్నలిస్టులకు అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అంతకు ముందు జర్నలిజం -సమాజం - బాధ్యత అనే అంశం పై సెమినార్ . కొలుపుల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ హితం కోరే జర్నలిస్టులకు ప్రస్తుతం రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తపరిచారు. వారి సౌకర్యార్థం ప్రత్యేక రక్షణ చట్టం తేవాల్సిన అవసరముందన్నారు.ప్రజా అవసరాలను గుర్తు చేస్తూ ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారన్నారు. సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ , పీసీసీ కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమాంమాట్లాడుతూ ప్రపంచీకరణతో విషయ సంస్కృతి జరిగిందన్నారు. కార్పొరేట్ వ్యవస్థలో విలువలు లేవని పూర్తిగా లాభార్జననే ధ్యేయంగా ఉందన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులకు ఎండి.ఖాజా, గోవర్ధన చారి, ఎంబా నరసింహులు, మడికొండ మల్లేశం, మరాఠీ రవి, పత్తిపాటి ఆనంద్, పాశం నవీన్, గడిసందుల నాగరాజు, కూరెళ్ల మల్లేశం, గుండేటి హరిబాబు, భువనగిరి మల్లేశం, ముత్యాల జలంధర్ శ్రీనివాస్, కొడారీ వెంకటేష్ కొలుపుల మల్లేశం స్మారక జర్నలిస్టు ఉత్తమ అవార్డులను అందజేశారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి కొలుపుల వివేకానంద ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గుర్రాల శివ, కొలుపుల నిఖిలేశ్వర్, కొలుపుల రమేష్, ఆరే విజయ్ కుమార్, అజయ్ సింగ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఆరిఫ్



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షునిగా పట్టణ కేంద్రానికి చెందిన మహమ్మద్ ఆరిఫ్‌ను నియమిస్తూ గురువారం మునుగోడు నియోజకవర్గ మైనార్టీ సెల్ కో ఆర్డినేటర్ షేక్ జానీబాబు పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆరిఫ్‌కు నియమక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భ ంగా జానీబాబు మాట్లాడుతూ డీసీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ మజహర్ పాషా ఆదేశాల మేరకు ఆరిఫ్‌ను మండల అధ్యక్షునిగా నియమించినట్టు తెలిపారు. తన నియమకానికి సహకరించిన టీపీసీసీ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్లా సోహెల్, జిల్లా అధ్యక్షులు షేక్ మజహర్ పాషా, ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మిక కుటుంబాలకు గీతన్నబంధు ప్రకటించాలి

నవతెలంగాణ -మోటకొండూర్

గీత కార్మికుల రాష్ట్ర ప్రభుత్వం గీతన్న బంధు పథకం పెట్టి కుటుంబానికి రూ.పది లక్షల ఆర్థిక సాయం అందించాలని కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొలగాని జయరాములు గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేజీ కేఎస్తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందు వరుసలో నిలబడి పోరాడిన కొట్లాడిన కల్లుగీత గౌడ సోదరులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడి 8 సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సహకారం గీత గౌడ కుటుంబాలకు అందలేదని పేర్కొన్నారు. కార్మికులకు మోటార్ బైకులు ఇస్తామని, ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించిన ఇప్పటివరకు అది అమలు చేయలేదని పేర్కొన్నారు. కులవృత్తులకు కుటుంబాలకు ఒక లక్ష రూపాయలు ఇస్తామని ప్రకటించిన పథకంలో గౌడ గీత సోదరులకు స్థానం లేదని, ఆ స్కీం మంత్రుల కమిటీకి చైర్మెన్‌గా ఉన్న వి.శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి ని ఒప్పించి గీతన్న బంధు ప్రవేశపెట్టి న్యాయం చేయాలని కోరారు.

మూసీ చెరువులను గోదావరి జలాలతో నింపాలి



నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా మూసి పరివాహక ప్రాంత చెరువులను గోదావరి జలాలతో నింపాలని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల రాష్ట్ర నాయకులు పిట్టల అశోక్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో చేపకు ఆపదొచ్చిందని మృగశిర కార్తె గురువారం మత్స్యకార నాయకులతో భువనగిరి అమరవీరుల స్థూపం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్కువ భాగం మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్నదన్నారు. ఇక్కడి చెరువులు, కుంటలలో వీపరితమైన కాలుష్యం వల్ల మత్స్య సంపద చనిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మత్స్యకారులు మాజీ యంపి టిసి దాసమోని వేంకటేష్, ఉడుత భాస్కర్, పసులాది రాంచందర్, గోదాసు లింగ స్వామి, గీస కోండల్, సామల ఆనంద్ పాల్గొన్నారు.

రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- వలిగొండ



మండల పరిధిలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతుల నుండి సేకరిస్తున్న ధాన్యంలో తాలు తరుగు పేరుతో నిలువు దోపిడీ చేస్తున్న రైస్ మిల్లర్స్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని, లారీల కొరతను నివారించేందుకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారీకి గురువారం సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలిగొండ మండలంలోని అనేక గ్రామాల్లో ఐకెపి,సింగిల్ విండో కేంద్రాల్లో రైతులనుండి మిల్లర్లు సేకరిస్తున్న ధాన్యాన్ని తాలు, తరుగు, తేమశాతం పేరుతో నిలువు దోపిడీ చేస్తూ రైతులకు తీవ్రమైన నష్టం చేస్తున్నారన్నారు. పులిగిల్ల,సంగెం,గ్రామాల్లో ఇంకా ధాన్యం మిగిలి ఉందని వెంటనే లారీల కొరతను నివారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు దొడ్డి భిక్షపతి, కొమ్మిడి సత్తిరెడ్డి పాల్గొన్నారు.

ఈదురుగాలికి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు

నవతెలంగాణ రామన్నపేట

మండలంలోని జనం పల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా ఇచ్చిన ఈదురు గాలితో కూడిన వర్షానికి గ్రామంలో కొన్ని వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగి పోయాయి. విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అధికారులు తక్షణమే స్పందించి నేలకొరిగిన విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త పోల్ ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్ రేఖ యాదయ్య అధికారులను కోరారు.



కవి రామన్న కల్యాణ కానుక

నవతెలంగాణ-చందంపేట

బొల్లారం గ్రామపంచాయతీలోని కవి రామన్న కళ్యాణ కానుక మీసేవ రమేష్ నాయక్ బాలు- ఇమ్మి వాళ్ల కుమార్తె సంపూర్ణ వివాహానికి కవి రమ్మన్న కళ్యాణ కానుక గురువారం 2016 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మన బ్రాహ్మణ బొల్లారం సర్పంచ్ మగటాల్ పార్వతి, లాల్ సింగ్ నరసింహ లక్ష్మణ్ నాయక్ బ్రహ్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా చెరువుల పండుగ వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం నీటి దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు గ్రామాలలో నీటిపారుదలశాఖ ఆధ్వర్యంలో చెరువుల పండగ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆడపడుచులతో బోనాలు, బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహించి, సహపంక్తి భోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,పలు శాఖలఅధికారులు, గ్రామస్తులు, తదితరులు,పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకలు

కొండమల్లేపల్లి :తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే చెరువుల పండుగ కార్యక్రమాన్ని గురువారం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొండమల్లేపల్లి, గుమ్మడవెల్లి, దేవరోని తండా, చింతకుంట్ల, పెండిపాకల, చిన్నఅడిచెర్లపల్లి, జానిగాన్‌తండా, కోర్రోని తండా, చెన్నంనేనిపల్లి ,ధోనియాల కేశ్య తండా, కొత్త బాయి, కోల్మంతలపాడు, గౌరీ కుంట తండా, ఆయా గ్రామాలలో సర్పంచులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి బతుకమ్మ పేర్చుకొని చప్పట్లు, కోలాటాల నడుమ ఆట పాటలతో ఘనంగా కుంట చెరువుల వద్దకు వెళ్లి బతుకమ్మ ఆటలు ఆడి బతుకమ్మ పూలను చెరువు నీటిలో వదిలి పెట్టి హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు,ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



బునాదిగానికాల్వలో గోదావరి జలాలు పారిస్తా

నవతెలంగాణ-మోత్కూరు

బునాదిగాని కాల్వ పనులను త్వరలోనే పూర్తి చేయిస్తానని, బస్వాపూర్ ప్రాజెక్ట్ అనుసంధానం చేయించి కాల్వలో గోదావరి జలాలు పారించి మోత్కూరు, అడ్డగూడూరు ప్రాంత రైతుల కాళ్లు కడుగుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నీటి పారుదలశాఖ ఆధ్వర్యంలో గురువారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద ఊరూరా చెరువుల పండుగ సభ నిర్వహించారు. తొలుత చెరువు వద్ద జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే పూజలు చేశారు. పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి బతుకమ్మలు, బోనాలు, కోలాట ప్రదర్శనలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బునాదిగాని కాల్వ ద్వారా నీళ్లు రావని తెలిసి కూడా ఆనాటి పాలకులు కాంట్రాక్టర్ల జేబులు నింపడానికే కాల్వ పనులు చేపట్టారని, మొదటి 15 కిలోమీటర్ల కాల్వ ద్వారానే భూములకు నీళ్లు అందలేదని, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ప్రత్యేక చొరవ తీసుకుని కాల్వకు నిధులు కేటాయించామని, బస్వాపూర్ రిజర్వాయర్ నుంచి బునాదిగాని కాల్వ లోకి గోదావరి జలాలను మళ్లించి మోత్కూరు, అడ్డగూడూరు మండలాలను సస్యశ్యామలం చేసే పూచి నాదేనన్నారు. సభకు ముందు టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ.2 కోట్లతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సభలో జడ్పీ చైర్మన్ ఎలిమినేటి నందీప్ రెడ్డి, రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీ నర్సింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, మార్కెట్ చైర్మెన్‌కొణతం యాకూబ్రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, బీఆర్ఎస్ మండల, మున్సిపాలిటీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, బొడ్డుపల్లి కల్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



ఇసుక, మట్టి మాఫియాను కొనసాగిస్తున్న అధికార పార్టీ ఎమ్మెల్యేలు

- ప్రభుత్వానివి మాటలే..చేతల్లేవు
- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కృష్ణారెడ్డి

నవతెలంగాణ-మునుగోడు

నియోజకవర్గాల అభివృద్ధి కోసం కృషి చేయాల్సిన అధికార పార్టీ ఎమ్మెల్యేలు అభివృద్ధిని పక్కకు పెట్టి ఇసుక మాఫియాకు తోడుగా గ్రామాలలోకి చొరబడి మట్టి మాఫియాను కొనసాగిస్తున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల కృష్ణారెడ్డి ఆరోపణ చేశారు. గురువారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు చండూరు రోడ్డులోని సత్య ఫంక్షన్ హాల్ నుండి నూతన పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం కృషి చేస్తామని గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలలో రైతులు పంట పొలాలకు పోసుకునే పల్లెల్లోని చెరువులోని నల్ల మట్టిని పట్టణాలలోని ఇటుక బట్టీలకు తరలించేందుకు ఎమ్మెల్యేల కనుస్థానంలో కాంట్రాక్టర్లు రాత్రి పగలు తేడా లేకుండా నల్ల మట్టి రవాణా చేస్తున్నారని ఆరోపించారు. గత మూడు, నాలుగు నెలలుగా మునుగోడు నియోజకవర్గం నుండి మైనింగ్ ద్వారా పర్మిషన్లు పొంది చెరువులోని నల్ల మట్టిని తరలించేందుకు గ్రామాలలో ప్రజాభిప్రాయం లేకుండా టిప్పర్ల ద్వారా ఓవర్ లోడ్‌తో వేల టిప్పుల నల్ల మట్టిని ఇటుక బట్టీలకు తరలించడంతో చెరువులో నల్ల మట్టిని చూడడం వల్ల భూగర్భ జలాలు పూర్తిగా దెబ్బతిని రైతులకు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు. నల్ల మట్టి తరలించేందుకు ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యేను గ్రామాల్లోకి వచ్చినప్పుడు గ్రామంలోని ప్రజలు తరిమికొట్టాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాదుకు కూతపట్టు దూరంలో



ఉన్న మునుగోడు నియోజకవర్గం ను పాలించిన పాలకులు తమ స్వలాభాల కోసం ఉపయోగించుకున్నారే తప్ప నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆ పాలకులు చేసింది ఏమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నరసింహగౌడ్, మాజీ ఎంపీపీ పోలగోని సత్యంగౌడ్, సీనియర్ నాయకులు నన్నూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పాల్వాయి చెన్నారెడ్డి, కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందుల సైదులు, పట్టణ అధ్యక్షులు యాసరాణి దినేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి కాటం వెంకన్న, నక్క వెంకన్న యాదవ్, పాలకూరి మహేష్, సూర మహేష్, జాల నరసింహ, బీ. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సోషల్ మీడియా కార్యవర్గ సభ్యుని నియామకం

నవతెలంగాణ-నాంపల్లి

బిజెపి ఐటి మరియు సోషల్ మీడియా విభాగం నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాదెపాక నాగరాజు నియామకం అయ్యారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా ఐటీ సెల్ విభాగం కన్వీనర్ మాదగోని నాగార్జున నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

నవ వధూవరులను ఆశీర్వదించినమోహన్‌నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ హీల్ కాలనీలోని రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సపావత్ గులాబీ రాములు(లేట్) దంపతుల కుమారుడు కార్తీక్ సింధుల వివాహ మహోత్సవానికి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నాగార్జునసాగర్ పట్టణ అధ్యక్షులు రమావత్ మోహన్‌నాయక్ హాజరై నవ వధువువరులను ఆశీర్వదించారు. వీరి వెంట నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు రమేష్ జి,మంగత నాయక్,ఆదాస్ నాగరాణి విక్రమ్, నందికొండ వార్డు ఆఫీసర్లు నిరంజన్, చిన్నమల్లు తదితరులు పాల్గొన్నారు.

సాయిబాబా స్వామి అనుగ్రహం పొందాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రతి ఒక్కరు సాయిబాబా స్వామి అనుగ్రహం పొందాలని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని సాయిబాబా దేవాలయం 17వ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముడవత్ జయప్రకాష్ నారాయణ, పానుగంటి మల్లయ్య, ఇలెందు శ్రవణ్, ఇమ్మడి బద్రయ్య, చంద్రమౌళి, బొడ్డుపల్లి కృష్ణ పాల్గొన్నారు.

ఊరురా చెరువు పండుగను పారదర్శకంగా చేపట్టాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఊరురా చెరువు పండుగను పారదర్శకంగా చేపట్టాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారిణి కాళిందిని అన్నారు. ఊరురా చెరువు పండగ సందర్భంగా గురువారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రి పాలెంలోని కానుగకుంట చెరువును నీటిపారుదల శాఖ డీఈతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా చెరువు కట్టను పరిశీలించి జరుగుతున్న ఏర్పాట్లపై అది కారులతో సమీక్షించారు. చెరువుకు ప్రత్యేక పూజలు చేయటంతో పాటు, బతుకమ్మ, బోనాలు ఆటపాటలతో మహిళలు తెలంగాణ సంస్కృతిని తెలియజేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి సహా పంక్తి భోజనం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, టిపి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి సోమిరెడ్డి రవీందర్ రెడ్డి, సతీష్ తదితరులున్నారు.

పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయని ప్రభుత్వం

- సీఎల్పీ నేత మల్లుబట్టివిక్రమార్క

నవతెలంగాణ-చందంపేట

పెండింగ్ సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలన్న చిత్తశుద్ధి తెలంగాణ ప్రభుత్వానికి లేదని సీఎల్పీ నేత మల్లు బట్టి విక్రమార్క అన్నారు. పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా గురువారం నియోజకవర్గంలోని చందంపేట మండలం నక్కల గండి రిజర్వాయర్ శిబిరం వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జిల్లాకి చుక్క నీళ్లు కూడా అదనంగా ఇవ్వలేదని దీనికి చర్చ సిద్ధమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరెంటు బిల్లు నష్టం తప్ప, తెలంగాణ ప్రజలకు, రైతులకు కలిగిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ఐదు లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వడానికి రూ. 5 లక్షల కోట్లు అప్పులు చేసి తెలంగాణ ప్రజలపై భారం మోపినట్లు ఆరోపించారు. ఈ సమావేశంలో మల్లు రవి, డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ,దూదిపాల వేణుధర్ రెడ్డి, జగన్ లాలు, నేనావత్ కిషన్ నాయక్, సిరాజ్ ఖాన్ జాల నరసింహారెడ్డి, చందంపేట ఎంపీపీ ఎన్ .పార్వతి చందు నాయక్, తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఏర్పాటుతోనే చెరువులకు మహర్దశ

మిర్యాలగూడ:తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోనే చెరువులకు మహర్దశ ఏర్పడిందని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరురా చెరువుల పండుగను అత్యంత వైభవంగా చెరువుల వద్ద ప్రజా ప్రతినిధులు రైతులు గ్రామ ప్రజలు అధికారులు సమక్షంలో నిర్వహించారు. రైతులు మహిళలు పెద్ద సంఖ్యలో పండుగ వాతావరణంలో బోనాలను ఎత్తుకొచ్చి, కోలాట బృందాలు ఆట పాటలు నడుమ డప్పు వాయిద్యాలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి చెరువు వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా సంస్కృతి కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించారు. మిర్యాలగూడ నియో జకవర్గ పరిధిలోని అన్ని చేరువులు వద్ద జరుగుతున్న ఊరురా చెరువుల పండుగను ఎమ్మెల్యే భాస్కర్ రావు సందర్శించి, కట్ట మైసమ్మ దేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంగళ హారతులు ఇచ్చి నైవైద్యం సమర్పించారు. మిర్యాలగూడ ఆర్డీవో బి. చెన్నయ్య, ఎంపీపీ నూకల సరళ హనుమంత రెడ్డి, వెంకటాద్రిపాలెం జప్తి వీరప్ప గూడెం శ్రీనివాస్ నగర్ గ్రామాలలో గల చెరువుల పండగల కార్యక్రమంలో సర్పంచ్ బారెడ్డి అశోక్ రెడ్డి, వెంకటరమణా చౌదరి (బాబి), ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, మాజీ సర్పంచ్ చిలుకూరి సత్యనారాయణ, యాద్గార్ పల్లి చెరువు వద్ద రైతుబంధు సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా చెరువుల పండుగ నిర్వహించారు. ఆలగడప చెరువు వద్ద ఆగ్రోస్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి ఆధ్వర్యంలో చెరువుల పండుగను ఘనంగా నిర్వహించారు. జప్తి వీరప్ప గూడెం గ్రామ చెరువు వద్ద మాజీ ఎంపీపీ రైతుబంధు సమితి మండల సభ్యులు పేలపోలు తిరుపతమ్మ ఆధ్వర్యంలో ఘనంగా చెరువుల పండుగ నిర్వహించారు. ఎమ్మెల్యే భాస్కర్ రావు హాజరయ్యారు. కిష్టాపురం చెరువు వద్ద ఎంపీపీ కార్యాలయ సూపరిండెంట్ కర్ణాకర్ రావు, సర్పంచులు ఎంపీటీసీలు రైతుబంధు సమితి అధ్యక్షులు సభ్యులు టిఆర్ఎస్ నాయకులు ఆయా గ్రామపంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు. అడవిదేవులపల్లి మండల కేంద్రం చెరువు వద్ద ఘనంగా చెరువుల పండుగను నిర్వహించారు. ఎన్ బిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిఆర్ఎస్ జిల్లా యువనేత నల్లమోతు సిద్దార్థ, ఎంపీపీ బాలు నాయక్ సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

